PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

శుక్రవారం 19-12-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 107 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## ప్రధాని నరేంద్ర మోదీకి అరుదైన గౌరవతం

### ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం



భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం వరించింది. అదిస్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌లో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ప్రధాని డాక్టర్ అబి అహ్మద్ అలీ.. 'ది గ్రేట్ ఆనర్ ఆఫ్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా' అవార్డుతో మోదీని సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతీయులందరి తరపునా ఈ అవార్డు స్వీకరిస్తున్నానన్నారు. భారత్-ఇథియోపియా బంధాలను పటిష్ఠం చేసేందుకు సహకరించిన ఎందరో భారతీయులకు ఇది గుర్తింపు అభివర్ణించిన మోదీ.. ఆ దేశ ప్రధాని అబీ అహ్మద్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. మోదీ.. తన తొలి ద్వైపాక్షిక పర్యటనలో భాగంగా ఇథియోపియా రాజధాని అదిస్ అబాబా చేరుకున్నారు. అంతకముందు.. విమానాశ్రయంలో ఆయనకు అబీ అహ్మద్ అలీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇరు దేశాల ప్రధానుల మధ్య పరస్పర ప్రయోజనకర విస్తృత స్థాయి ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. థియోపియాకు వెళ్లడానికి ముందు జోర్డాన్ దేశంలో పర్యటించారు మోదీ. ఆ దేశ రాజధాని అమ్మాన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. రానున్న ఐదేళ్లలో భారత్-జోర్డాన్ ద్వైపాక్షిక వాణిజ్య బంధాన్ని రెట్టింపు చేసి 500 కోట్ల డాలర్ల స్థాయికి చేరుకునేలా ప్రయత్నం



చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశ ఆర్థికాభివృద్ధిలో భాగస్వామ్యం వహించి లబ్ధి పొందాలని ఆ దేశ వాణిజ్య సంస్థలను కోరారు మోదీ. ఈ కార్యక్రమంలో ఆ దేశ యువరాజు హుసేన్ సహా వాణిజ్య, పరిశ్రమల శాఖల విభాగాధిపతులు పాల్గొన్నారు.

# ఆందోళనకరంగా రూపాయి పతనం !

రోజురోజుకూ రూపాయి పతనం ఆందోళన కలిగిస్తోంది. అదేపనిగా దిగుమతులు పెంచుకోవడం, ఎగుమతులు తగ్గడం వంటి కారాణాలకు తోడు అంతర్జాతాయ పరిణామాల నేపథ్యంలో రూపాయి దిగజారుతోంది. ప్రపంచ మార్కెట్లో మన వస్తువుల ఉత్పత్తులు పెరిగితేనే మన విదేశీ మారక నిల్వలు పెరగడంతో పాటు, రూపాయి బలపడగలదు. అయితే గత దశాబ్దకాలంతో పోలిస్తే రూపాయి విలువ వందశాతం పడిపోయింది. ఇప్పుడు డాలర్‌తో పోలిస్తే 91 రూపాయలకు చేరింది. ఇది మనకు గుదిబండగా మారినా పెద్దగా స్పందన రావడం లేదు. ఆర్థికవేత్తలు, ప్రభుత్వం దీనిపై సీరియస్‌గా దృష్టి సారించడం లేదా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఫారెక్స్ మార్కెట్లో రూపాయి యధేచ్ఛగా దిగజారుతూనే ఉంది. మంగళవారం డాలర్ మారకంలో రూపాయి విలువ మరో 15 పైసలు క్షీణించి ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి 90.93 వద్ద స్థిరపడింది. అంతకు ముందు ఇంట్రాడేలో 36 పైసలు క్షీణించి జీవితకాల కనిష్ఠ స్థాయి 91.14 వరకు కూడా దిగజారింది. కేవలం 10 ట్రేడింగ్ సెషన్లలోనే డాలర్ మారకం లో రూపాయి 90 నుంచి 91 స్థాయికి పడిపోయింది. కేవలం ఐదు సెషన్లలోనే 1 శాతం మేరకు నష్టపోయింది. డాలర్ బలహీనత, క్రూడాయిల్ ధరల తగ్గుదల సైతం రూపాయి పతనాన్ని నిలువరించలేకపోయాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 1.54 శాతం దిగజారి 59.63 డాలర్లకు దిగివచ్చింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నెలలోనే రూపాయి 92 కన్నా దిగజారవచ్చని ఫారెక్స్ ట్రేడర్లు అంచనా వేస్తున్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి భారత్ చేసిన కొత్త ప్రతిపాదనలను స్వీకరించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంగీకరించలేదన్న వార్తలు రూపాయి మారకాన్ని ప్రభావితం చేశాయని ఫారెక్స్ ట్రేడర్లంటున్నారు.

పేజి 2లో ▶

## హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి

### ద్రౌపది ముర్మకు స్వాగతం పలికిన గవర్నర్, డిప్యూటి సిఎం



శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు చేరుకున్నారు. హకీంపేట ఎయిర్‌పోర్టులో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క తదితరులు ఆమెకు స్వాగతం పలికారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డిసెంబర్ 17 నుంచి 22 వరకు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. పేజి 2లో ▶

## ఢిల్లీలోనే సిఎం రేవంత్ మకాం

### అక్కడే ఉండడంతో రాజకీయంగా చర్చలు



తెలంగాణ సీఎం రేవంత్ హస్తినలో మూడు రోజుల నుంచి మకాం వేశారు. ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్ళడం కొత్తకాదు, పార్టీ పెద్దలు, కేంద్ర మంత్రుల్ని కలవడమూ కొత్త కాదు.. మరి ఇప్పుడే ఎందుకు ప్రత్యేకంగా అక్కడే ఉ ఒడిపోవడంపై సర్వత్రా చర్చ సాగుతోంది. ఫుట్‌బాల్ స్టార్ మెస్సీ హైదరాబాద్ టూర్ ముగిసిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్ళిపోయారు. మ్యాచ్ చూడ్డానికి వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో కలిసి ఉప్పల్ స్టేడియం నుంచే నేరుగా ఢిల్లీ వెళ్ళిపోయారు. ఓట్‌చోరీ అంటూ 14న అక్కడ రామ్ లీలా మైదానంలో పార్టీ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ ముఖ్యులతో కూడా భేటీ అయ్యారు. ఇక మంగళవారంనాడు సోనియాగాంధీ, ఇద్దరు కేంద్ర మంత్రులతో కూడా సమావేశమయ్యారు. అంతవరకు బాగానే ఉన్నా? సీఎం ఇన్ని రోజులు ఢిల్లీలో ఉండటం మీదనే రకరకాల అనుమానాలు, చర్చలు వస్తున్నాయి. వాస్తవానికి సోమవారం ఉదయమే ఆయన హైదరాబాద్ తిరిగి వస్తారని అంతా భావించారు. అలా కాకుండా మూడు రోజులు ఢిల్లీలో మకాం వేశారంటే?ఏదో జరిగిపోతోందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే రాహుల్ కూడా అక్కడ లేడు. ఆయన జర్మనీ పర్యటనకు వెళ్లారు. సీఎం ఢిల్లీ టూర్‌కు ముందే మాట్లాడిన పీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్ క్యాబినెట్ పునర్ వ్యవస్థీకరణకు కసరత్తు జరుగుతోందని ప్రకటించారు. దీంతో ఆ విషయమై సీరియస్‌గా వర్కౌట్ చేయడం కోసమే ముఖ్యమంత్రి ఇన్నాళ్ళు ఢిల్లీలో ఉన్నారా అన్నది కూడా అనుమానమే. ఇదే అయితే రాహుల్ ఉంటేనే ఇది ముందుకు సాగుతుంది. అదే సమయంలో మరిన్ని అనుమానాలు కూడా ఉన్నాయి .

పేజి 2లో ▶

### ఏఎన్నార్ కళాశాల విద్యార్థుల స్కాలర్‌షిప్‌లకు రూ.2 కోట్ల విరాళం:




### గ్రామస్థాయి సామర్థ్యాల పెంపునకు కృషి: పవన్ సూచన



అమరావతి,డిసెంబర్17(ఆర్ఎన్ఎ): రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్న కలెక్టర్లు అందరికీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందనలు తెలియజేశారు. 5 వ జిల్లా కలెక్టర్ల సదస్సులో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. 4 వేల కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు వేశామన్నారు.

పేజి 2లో ▶

### సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు

# గట్టిగా బుద్ధి

గ్రామపాలన పడకేయడంతో ఒటుతో సమాధానం

తూప్రాన్ మండల సర్పంచ్‌లోతో హరీష్ రావు




దిల్లీ: కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాతో ఏపీ భాజపా నేతలు భేటీ అయ్యారు. కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ,

పేజి 2లో ▶



### కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాతో ఏపీ భాజపా నేతల భేటీ

### సంక్రాంతికి 16 అదనపు ప్రత్యేక రైళ్లు: దక్షిణ మధ్య రైల్వే



హైదరాబాద్: సంక్రాంతి సందఠరేగా 16 అదనపు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. సికింద్రాబాద్, వికారాబాద్ నుంచి శ్రీకాకుళం రోడ్‌కు ఈ రైళు వెళ్తాయని పేర్కొంది. జనవరి 9 నుంచి 19 మధ్య ఇవి అందుబాటులో ఉంటాయని తెలిపింది. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో శ్రీధర్ ఓ ప్రకటనలో తెలిపారు.

### ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను తోసిపుచ్చిన స్పీకర్



# ఆందోళనకరంగా రూపాయి పతనం !

మొదటి పేజీ తరువాయి

సరికొత్త ప్రతిపాదనలను భారత్ ఖరారు చేసే వరకు డీల్ నిలిచిపోయినట్టే అన్న భయాలు సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. మరోపక్క రూపాయి పతనాన్ని నిలువరించేందుకు ఆర్‌బీఐ జోక్యం చేసుకోకపోవడం వల్ల విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు నిధులు ఉపసంహరించడం మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టయింది.ఇదిలా ఉండగా 2027 జూన్ నాటికి రూపాయి 92-94 స్థాయికి దిగజారవచ్చని యాక్సిస్ బ్యాంక్ చీఫ్ ఎకనామిస్ట్ నీలకంఠ్ మిశ్రా అంచనా వేస్తున్నారు. అయితే రూపాయి ఎంత దిగజారినా మనం భయపడాల్సిందేమీ లేదన్నది ఆయన అభిప్రాయంగా ఉంది. మనం 68,500-69,000 కోట్ల డాలర్ల భారీ విదేశీ మారకపు నిల్వలతో అత్యంత శక్తివంతంగా ఉన్నామని ఆయన అన్నారు. ఈ ఏడాది డిసెంబరు 3వ తేదీ వరకు రూపాయి విలువ 5.1 క్షీణించిందని కేంద్రమంత్రి పంకజ్ వెల్లడించారు. రూపాయి విలువ ఇంతగా పడిపోవడానికి వాణిజ్య లోటే కారణమని ప్రభుత్వం చెబుతోంది. రూపాయి నిరంతర పతనం అంశాన్ని కొందరు సభ్యులు రాజ్యసభలో ప్రస్తావించగా ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఈ ప్రకటన చేశారు. ఈ ఏడాది రూపాయి విలువను వాణిజ్య లోటు, అమెరికాతో వాణిజ్య ఒప్పందం ప్రభావితం చేశాయని మంత్రి చెప్పారు. రూపాయి విలువ క్షీణత వల్ల ఎగుమతి రంగం పోటీ సామర్థ్యం పెరుగుతుందని ఆయన అన్నారు. ఇదే సమయంలో దిగుమతుల విలువ పెరగవచ్చని కూడా ఆయన అంగీకరించారు. రూపాయి విలువను మార్కెట్ నిర్ణయిస్తుందని, దానికి ఎలాంటి లక్ష్యాన్ని నిర్దేశించలేదని మంత్రి స్పష్టం చేశారు. అయితే రూపాయి కదలికలను ఆర్‌బీఐ నిరంతరం ట్రాక్ చేస్తున్నదని, ఆటుపోట్లు తీవ్రంగా ఉంటే అవసరమైన మేరకు జోక్యం చేసుకుంటుందని ఆయన చెప్పారు. అయితే డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ మరింత క్షీణించే అవకాశం ఉందని, అయితే దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కొందరు వాదిస్తున్నారు. ఫార్వర్డ్స్ మార్కెట్‌లో ఆర్‌బీఐ జోక్యం వల్ల సమస్య వస్తోందని, ఇంతకు ముందు రూపాయిని ఒక స్థాయికి కట్టడి చేయడం ఒక తప్పిదమని పేర్కొన్నారు. గతంలో చేసిన తప్పిదాలు ఇప్పటికీ వెంటాడుతున్నాయని తెలిపారు. ఇకపోతే ఇటీవలి కాలంలో అమెరికా తనకు గిట్టని దేశాలపై డాలర్‌తో బాదుతోంది. రష్యా, ఇరాన్, వెనెజువెలా దేశాలపై ఆర్థిక ఆంక్షలు విధించింది. డాలర్లు చిక్కకుండా చేసి, వాటి వ్యాపారాన్ని దెబ్బతీసింది. ఆ దేశాలను ప్రపంచ వాణిజ్యం నుంచి బయటికి పంపడానికి ఇదంతా చేసింది. రేపు తమకూ ఇలాంటి పరిస్థితే తలెత్తితే ఎలాగని ఇతర దేశాల్లో ఆందోళనతో కూడిన అనుమానం మొదలైంది. ఫలితంగా, డాలర్ మీద ఆధారపడటం తగ్గించి కొత్త మార్గాల్లో వాణిజ్యం చేసే ప్రయత్నం ఊపందుకొంటోంది. రష్యా కూడా చైనా, భారత్, కొన్ని ఆఫ్రికన్ దేశాల కరెన్సీలు, రూబుళ్లలో వ్యాపారం చేస్తోంది. భారత్ 30 దేశాలతో రూపాయితో జమలు, చెల్లింపులకు ఖాతాలు తెరచింది. అయితే రష్యాకు భారత్ చేసే ఎగుమతులకన్నా దిగుమతులే ఎక్కువ కావడంతో మన రూపాయలు రష్యన్ బ్యాంకుల్లో పేరుకుపోతున్నాయి. రష్యా భారత్ నుంచి ఎక్కువ దిగుమతులు చేసుకుంటే అవి ఖర్చయ్యేవి. కాకపోతే, ఆ రూపాయలతో భారత్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉండటంతో, ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారత్ ఇతర దేశాలతో రూపాయలు, స్థానిక కరెన్సీల్లో వ్యాపారం మొదలుపెట్టింది. సింగపూర్, యుఏఈ, నేపాల్, భూటాన్‌లలో యూపీఐ చెల్లింపులు ఊపందుకుంటున్నాయి. ఒక్కసారిగా డాలర్లకు దూరం జరిగితే చమురు, ఇతర దిగుమతుల ధరలు పెరిగిపోయి సామాన్యులు ద్రవ్యోల్బణం బారిన పడతారు. అందుకే డాలర్ ఆధిపత్యాన్ని క్రమక్రమంగా వదిలించుకోవాలని ప్రపంచ దేశాలు చూస్తున్నాయి.ఈ క్రమంలో భారత్ కూడా బలమైన వాణిజ్యం దిశగా అడుగులు వేయాల్సి ఉంది. అంతకుముందే రూపాయిని బలోపేతం చేసుకుంటే మంచిది. ప్రపంచంలో ఇప్పటికీ 47శాతం లావాదేవీలకు డాలర్లనే ఉపయోగిస్తున్నారు. అందుకని, మరికొంత కాలం డాలర్ ఆధిపత్యం కొనసాగవచ్చు. ఆ తరవాత కూడా డాలర్ స్థానాన్ని ఏ ఒక్క దేశ కరెన్సీ ఆక్రమించకపోవచ్చు. స్థానిక కరెన్సీలు, డిజిటల్ కరెన్సీలు, బంగారం వాడకం పెరగవచ్చు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేట్‌కు ధారాదత్తం

### జగన్ హయాంలో 17 మెడికల్ కాలేజీలు ప్రారంభం

### పేదలకు వైద్యం అందుబాటులోకి తేవాలన్న లక్ష్యం

### వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

అమరావతి,డిసెంబర్17

మాజీ సీఎం వైఎస్ జగన్ విజన్‌తో 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టారని, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రి ఉండాలన్నది సంకల్పించారని వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలు వస్తే ఆరోగ్యశ్రీ ఖర్చులు తగ్గుతాయని జగన్ భావించారన్నారు. సీఎం చంద్రబాబు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తున్నారని మండిపడ్డారు. విద్య, వైద్యం పూర్తిగా ప్రైవేట్ పరం అయితే ప్రభుత్వం ఉండి ఏం లాభం అని.. ఇది పీపీపీ కాదు, పెద్ద స్కామ్ అన్న ÷ర్ అయ్యారు. ఏదైనా ప్రైవేటుకు వెళ్తే ప్రజలకి నష్టమే అని సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.'వైఎస్ జగన్ చాలా కృషి చేసి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు తీసుకువచ్చారు. సీఎం చంద్రబాబు ప్రభుత్వం అన్యాయంగా ప్రైవేట్ పరం చేస్తానంటుంది. ప్రైవేటుపరం అయిపోతే పేదల పరిస్థితి ఏంటి?. విద్య, వైద్యం పూర్తిగా ప్రవేటు అయిపోతే ప్రభుత్వం ఉండి ఏం లాభం?. ప్రైవేట్ అత్యుత్తమం అని చంద్రబాబు చెప్పడం దారుణం. ప్రైవేట్ వాళ్ళు ఎందుకు సర్వీస్ చేస్తారు?. సొంతగా సర్వీస్ చేస్తే పర్లేదు ప్రభుత్వ ఆస్తులు కట్టబెట్టాక ఏంటి?. ఇది పీపీపీ కాదు పెద్ద స్కాం. ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. విభజన తర్వాత ఇంత స్పందన రావడం ఇదే మొదటిసారి. అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సంతకాలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగ 1.4 కోట్ల సంతకాలు వచ్చాయి. ప్రజల స్పందనకి చంద్రబాబు కొంచం తగ్గారు. ప్రభుత్వ అనే పేరు ఉంటుంది అంటున్నాడు. పేరు ఒక్కటే ఉంటే ఏమి ఉపయోగం.. అన్ని ఇచ్చి ప్రైవేటుకి ఇవ్వడం ఏంటి?. రాష్ట్రంలో చాలా మెడికల్ కాలేజీలు హాస్పిటల్స్ ప్రభుత్వం నడపడం లేదా?. రెండేళ్లు జీతాలు ఇస్తాం అంటున్నారు.. వాటికి అయ్యే ఖర్చుతో కాలేజీలు పూర్తి చెయ్యండి. ఏ విద్యార్థి అయినా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో చదవాలని కోరుకుంటారు. అవసరం లేకపోయినా చంద్రబాబు ప్రైవేటీకరణను నెత్తిన పెట్టుకున్నాడు' అని సజ్జల మండిపడ్డారు. 'సీఎం చంద్రబాబు సిద్ధాంతమే ప్రవేటీకరణ. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమే. చంద్రబాబు ఇక్కడితో ఆగడు పీహెచ్సీలు కూడా ప్రయివేటుకు ఇస్తాను అంటాడు. చంద్రబాబు రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్నాడు. కోటి నాలుగు లక్షల 11 వేల సంతకాలు వచ్చాయి. బ్యాలెట్ బాక్స్ లో ఓటు వేసినట్టే ప్రజలు తీర్పు ఇచ్చారు. ప్రజల నిర్ణయాన్ని చంద్రబాబు

## ఢిల్లీలోనే సీఎం రేవంత్ మకాం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ రవీంద్రభారతిలో సోమవారం నాడు దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ జరిగింది. ఆ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి వస్తున్నట్టు చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల దాకా ఇదే మాట వినిపించింది. ఎస్పీ బాలు విగ్రహాన్ని సీఎం ఆవిష్కరిస్తారని అనుకున్నా కానీ జరగలేదు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో సీఎం రాకపోవడానికి.. ఢిల్లీ మీటింగ్స్‌కు మించిన ప్రత్యేక కారణాలు వేరే ఉన్నాయా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని రవీంద్రభారతిలో పెట్టడాన్ని వ్యతిరేకించారు కొందరు తెలంగాణ కవులు. రాష్ట్ర గీతంగా ఉన్న జయ జయ జయహే తెలంగాణ పాటను అప్పట్లో పాడటానికి ఎస్పీబీ నిరాకరించారని, అలాంటి గాయకుడి విగ్రహం ఇక్కడ ఎందుకంటూ.. పృధ్వీ లాంటి తెలంగాణా ఉద్యమకారులు అభ్యంతరం చెప్పారు. ఇది మెల్లిగా పెరిగి వివాదాస్పద స్థాయికి చేరుకుంది. అందుకే ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ విగ్రహావిష్కరణకు డుమ్మా కొట్టారన్నది కొందరి విశ్లేషణ. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి శ్రీధర్ బాబును పంపించి తాను మాత్రం కావాలనే ఢిల్లీలో పార్టీ పెద్దలు, కేంద్ర మంత్రులతో షెడ్యూల్ పెట్టుకున్నారని అనుమానించే వాళ్ళు సైతం ఉన్నారు. మంగళవారంనాడు ఢిల్లీలో బిజీ షెడ్యూల్‌లోనే ఉన్నారు సీఎం. పార్టీ పెద్ద సోనియాగాంధీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ని కలిసి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు సహకరించమని విజ్ఞప్తి చేశారు. మొత్తం 105 స్కూల్స్ పెట్టాలనుకుంటున్నందున వీటి కోసం తీసుకునే రుణాలను ఎఫ్ఆర్బీఎం నుంచి మినహాయించాలని నిర్మలను కోరారు సీఎం. తర్వాత కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసి రాష్ట్రంలో ఐఐఎం ఏర్పాటుకు కావాల్సిన 200 ఎకరాల భూమిని గుర్తించామని చెప్పారు. అనుమతులు మంజూరు చేస్తే అవసరమైన వసతులు కల్పిస్తామని కూడా వివరించారు. ఇకపోతే బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు వచ్చారు. ఆమెకు డిప్యూటి సిఎం భట్టి స్వాగతం పలికారు. షెడ్యూల్ ప్రకారం సిఎం రేవంత్ రెడ్డి స్వాగతించాలి. కానీ ఢిల్లీలోనే ఉండిపోవడంతో రాలేకపోయారు.

ఎవరి అనుమానాలు ఎలా ఉన్నా.. ఈ మూడ్రోజులు అక్కడే ఎందుకు మకాం వేశారన్న దానిపై అనుమానాలు కలుగుతూనే ఉన్నాయి.

## ఏఎన్నార్ కళాశాల విద్యార్థుల స్కాలర్‌షిప్‌లకు రూ.2 కోట్ల విరాళం:

మొదటి పేజీ తరువాయి

గుడివాడ: తన తండ్రి అక్కినేని నాగేశ్వరరావు (ఏఎన్నార్) పెద్దగా చదువుకోకపోయినా వేల మందికి బంగారు భవిష్యత్తు ఇచ్చేందుకు క ృషి చేశారని ప్రముఖ సినీనటుడు అక్కినేని నాగార్జున అన్నారు. క ృషా? జిల్లా గుడివాడలో ఏఎన్నార్ కళాశాల వజ్రోత్సవ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్, మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజాతో కలిసి ఆయన పాల్గొన్నారు. కళాశాలలో రూసా భవనాన్ని నాగార్జున ప్రారంభించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ 1959లో కళాశాలకు ఏఎన్నార్ రూ.లక్ష విరాళం అందించారన్నారు. విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల కోసం తమ కుటుంబం తరఫున రూ.2 కోట్ల విరాళం అందిస్తున్నట్లు నాగార్జున ప్రకటించారు. మనుషులు శాశ్వతం కాదని.. మనం చేసే పనులు శాశ్వతమని చెప్పారు. "రైతుబిడ్డ అయిన నాగేశ్వరరావుకు చదువంటే ఎంతో ఇష్టం. సినిమాకు రూ.5వేలు పారితోషకం వచ్చే 1951లో కళాశాలకు రూ.లక్ష విరాళంగా ఇచ్చారు. ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు నేడు దేశ, విదేశాల్లో ఎంతో ఉన్నత స్థానాల్లో ఉన్నారు. కళాశాల అభివ ృద్ధికి స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తోడ్పాటు అందించాలి. గుడివాడలో నాపై చూపుతున్న ప్రేమాభిమానాలకు చేతులెత్తి నమస్కరిస్తున్నా" అని నాగార్జున అన్నారు.

జస్టిస్ బట్టు దేవానంద్ మాట్లాడుతూ మహోన్నత ఆలోచనతో ఈ కళాశాల ఏర్పడిందని చెప్పారు. 75 ఏళ్లుగా వేలాది మందికి మంచి భవిష్యత్తును ఇవ్వడమే కాక దేశానికి గొప్ప పౌరులను అందించిందన్నారు. ఈ కళాశాలలో చదివిన నేను.. హైకోర్టు న్యాయమూర్తి స్థాయికి ఎదిగానని చెప్పారు. అనంతరం నాగార్జునను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సత్కరించారు. నాగార్జున రాకతో విద్యార్థులు కేరింతలు కొట్టారు.

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి

మొదటి పేజీ తరువాయి

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని.. రేవంత్ రెడ్డికి మైండ్ బ్లాక్ అయిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, డంపు యార్డులు అన్నీ మూలకు పడ్డాయని తెలిపారు. అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని.. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని అన్నారు.బుధవారం నాడు గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మండలనికి చెందిన పలువురు సర్పంచ్‌లను హరీష్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని... ప్రజల తీర్పు చూసి కాంగ్రెస్ నాయకులకు షాక్ తగిలిందన్నారు. మొదటి దఫా ఫలితాలు చూసి షాక్ అయ్యారని.. రెండో దఫా ఫలితాలు చూసి మైండ్ బ్లాక్ అయ్యిందంటూ కామెంట్స్ చేశారు. ఇక ఈ రాత్రి వచ్చే మూడో దశ ఫలితాలు కూడా కాంగ్రెస్ పార్టీనీ నిరాశపరచక తప్పదని అన్నారు. ఈ ఓటమి భయంతోనే ఇప్పుడు డబ్బు సంచులు పట్టుకొని హైదరాబాద్ నుంచి బయలుదేరారని తెలిపారు. పోలీసులను అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. నాడు ఢిల్లీలో అవార్డులు ఇస్తే తెలంగాణ పల్లెల పేర్లు లేకుండా జాబితా ఉండేది కాదని.. కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో తెలంగాణకు ఒక్క అవార్డు కూడా రాలేదని అన్నారు. పల్లెలు అపరిశుభ్రంగా మారాయని... కనీసం కేసీఆర్ కొనిచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోసే పరిస్థితి కూడా ఈ ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు. నాడు కేసీఆర్ ప్రతి నెలా పల్లెలకు నిధులు విడుదల చేసేవారని.. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వ నిధులు బంద్ అయ్యాయన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులను మాజీ మంత్రి హెచ్చరించారు. దాడులు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు.బిఆర్ఎస్‌లో గెలిచిన వారిని బలవంతంగా పార్టీలో చేర్చుకోవాలని చూసినా కుదరదన్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ కార్యకర్తలు ఉద్యమకారులని గుర్తుంచుకోవాలని..వారు బెదిరింపులకు లొంగరని స్పష్టం చేశారు. దేశం వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశగా వెళ్తోందని.. బహుశా మరో ఆరు నెలల్లోనో ఏడాదిలోనో ఎన్నికలు రావచ్చని చెప్పుకొచ్చారు. రెండేళ్లలో కచ్చితంగా మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని... మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. గెలిచిన సర్పంచులంతా ధైర్యంగా ఉండాలని.. మళ్ళీ గ్రామాలకు మంచి రోజులు వస్తాయని... అభివృద్ధి పథంలో గ్రామాలన్నీ ప్రయాణిస్తాయని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

## ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను తోసిపుచ్చిన స్పీకర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై తెలంగాణ స్పీకర్ ప్రసాద్‌కుమార్ తీర్పు వెలువరించారు. తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టి వేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్టు ఆధారాలు చూపలేకపోయారని తీర్పులో పేర్కొన్నారు. అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని, సాంకేతికంగా ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు భారత రాష్ట్ర సమితిలోనే ఉన్నట్టు స్పష్టం చేశారు.

మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలు చేయగా.. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరిపై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన విచారణ ఇంకా పూర్తి కాలేదు. అనర్హత పిటిషన్లపై సభాపతి త్వరగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ఈనెల 19న మరోమారు విచారణ జరగనుంది. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేసిన సభాపతి.. ఇవాళ ఐదుగురికి సంబంధించి తీర్పు ఇచ్చారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలే యాదయ్య, సంజయ్ కుమార్‌కు సంబంధించి గరువారం తీర్పు వెలువడనుంది.

## హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి

మొదటి పేజీ తరువాయి

హకీంపేట, అల్వాల్, బొలారం, తిరుమలగిరి, కార్ఖానా ప్రాంతాల్లో వాహనాల డైవర్షన్ కొనసాగుతుంది. రాష్ట్రపతి పర్యటన ముగిసే వరకు డ్రోన్లు, పారా గ్లైడర్స్, మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఎగురవేతపై నిషేధం. 18న సికింద్రాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో ఆమె విశ్రాంతి తీసుకుంటారు. 19న రామోజీ ఫిలిమ్ సిటీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరవుతారు. పలు అభివృద్ధి శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేస్తారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పాల్గొంటారు. 21న రాష్ట్రపతి నిలయంలో ప్రముఖుల కోసం 'ఎట్ హోమ్', పౌరుల భేటీ లో పాల్గొంటారు. 22న సాయంత్రం ప్రత్యేక విమానంలో తిరిగి ఢిల్లీకి బయలుదేరుతారు.

## వృద్ధి లక్ష్యాన్ని 17.11 శాతంగా పెట్టుకున్నాం

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..లైవ్ స్టాక్, మాన్యుఫాక్చరింగ్, ఫిషింగ్ సహా వేర్వేరు రంగాల్లో ఈ ప్రగతిని సాధించాలని కలెక్టర్లకు తెలియజేశారు. వ్యవసాయ రంగం ఎప్పుడూ డిమాండ్ డ్రివెన్‌గా ఉండాలన్నారు. జీఎస్డీపీ సాధనలో ప్రణాళిక అత్యంత కీలకమని... జిల్లా స్థాయిలో పక్కా ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. అందుకే అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా కొన్ని ప్రాంతాలకు చేయూత ఇస్తున్నామని చెప్పారు. ప్రతీ యూనిట్, ప్రతీ శాఖలో సామర్థ్యాలను పెంచేందుకు ప్రయత్నిస్తున్నా మన్నారు. వచ్చే కలెక్టర్ల సదస్సుకు ప్రగతిలో, కలెక్టర్లు, ఉన్నతాధికారుల పనితీరులో క్వాంటం ఇంప్రూవ్మెంట్ కనిపించాలని తెలిపారు. పశుగ్రాసం పెంచే అంశంపై డ్వాక్రా మహిళలను భాగస్వామ్యం చేయలని అన్నారు. గతంలో తెలంగాణతో పోటా పోటీగా ఉండేవాళ్లమని.. గత ప్రభుత్వం అవలంభించిన తప్పుడు విధానాల వల్ల ఏపీ దక్షిణ భారతదేశంలో చివరి స్థానానికి చేరిందన్నారు. దీన్ని తిరిగి గేరప్ చేయాలని.. అగ్ర స్థానానికి చేరాలని చెప్పుకొచ్చారు. 2024 తర్వాత జీఎస్డీపీ కాస్తంత మెరుగైందన్నారు. వ్యవసాయ రంగంపై బాగా ఫోకస్ పెట్టాలని తెలిపారు. వ్యవసాయ రంగంలో ఎంత చేస్తున్నా... ఇంకా మిగిలే ఉంటుందని అన్నారు. మార్కెటింగ్ ఇంటెలిజెన్స్ బలోపేతం చేయాలని సీఎం తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు మన ఉత్పత్తులను పంపేలా చేయగలిగితే వ్యవసాయ రంగం సుస్థిరత సాధిస్తుందని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ఎగుమతి చేసే స్థాయిలో పంటలు పండించాలని అన్నారు. ఉద్యాన రంగంలో కూడా భారీ ఎత్తున పెట్టుబడులు రావాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. బీ ఖరీఫ్ రబీ మూడు సీజన్లు స్వల్ప కాలిక, ఐదేళ్ల కాలానికి మధ్య, 10 -15 ఏళ్లకు దీర్ఘకాలిక ప్రణాళికల్ని తయారు చేసుకోవాలని ఆదేశించారు. డిమాండ్ డ్రివెన్ పంటలు, వాటర్ సెక్యూరిటీ, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రిటెక్ లాంటి పదిసూత్రాలను ఇంటిగ్రేట్ చేసుకోవాలన్నారు. హార్టికల్చర్ విషయంలో ఏపీ నెంబర్ 1 ఉన్నామన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో పూర్వోదయ కింద అభివృద్ధి ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. 2047కు ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఏ ఒక్కరు వెనుకపడినా లక్ష్యాలను చేరుకోవటం కష్టతరం అవుతుందని తెలిపారు. గేట్స్ ఫౌండేషన్, అగ్రివాచ్ లాంటి సంస్థల సేవలను వినియోగించుకుని రైతులకు లాభసాటిగా ఉండేలా చర్యలు తీసుకోవాని సమావేశంలో వెల్లడించారు.దేశీయంగా, అంతర్జాతీయ మార్కెట్లకు పంపేలా చర్యలు ఉండాలన్నారు. 60-70 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులు కూడా ఈ ఉద్యాన పంటల రంగంలో రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. నాణ్యమైన ఉత్పత్తులను పండించేలా రైతులకు అవగాహన చైతన్యం కల్పించాలని అన్నారు. సేవల రంగంలో పర్యాటకం కూడా కీలకమని స్పష్టం చేశారు. బాపట్లలోని సూర్యలంక లాంటి బీచ్‌ల వద్ద ప్రముఖ బ్రాండ్లు వచ్చేలా చూడాలని కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. విశాఖ భాగస్వామ్య సదస్సులో చేసుకున్న ఒప్పందాలను గ్రౌండ్ చేసుకునేలా భూ కేటాయింపులు చేసుకోవాలని మంత్రి లోకేష్ అన్నారు. సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు దీనిపై దృష్టి పెట్టాలన్నారు. ఐటీ, పరిశ్రమలు, ఎంఎస్‌ఎంఈ మంత్రులంతా దీనిపై ప్రత్యేక దృష్టితో ఉన్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## గ్రామస్థాయి సామర్థ్యాల పెంపునకు కృషి: పవన్ సూచన

మొదటి పేజీ తరువాయి

1.20 లక్షల ఫాం పాండ్స్ తవ్వి లక్ష్యాలను చేరుకున్నామన్నారు. రూ. 4,330 కోట్ల మేర నిధులను వేతనాలుగా నరేగా నుంచి చెల్లించామని.. గ్రామ పంచాయితీల్లో రెవెన్యూ ఆర్జనపై కూడా దృష్టి సారించామని చెప్పారు.గ్రామీణ స్థాయిలో పాలనా సామర్థ్యాల పెంపు కోసం కృషి చేయాలని సూచించారు. మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధిపైనా కలెక్టర్లు దృష్టి పెట్టాలని అన్నారు. కేంద్ర పథకాల అమలులో వంద శాతం ఫలితాలు సాధించిన అల్లూరి, పార్వతీపురం మన్యం జిల్లాల కలెక్టర్లను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు.

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో ఏపీ భాజపా నేతల భేటీ

మొదటి పేజీ తరువాయి

పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆయన్ను కలిశారు. సుమారు 20 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. ఏపీలో ప్రభుత్వ కార్యక్రమాల అమలు, అటల్ సందేశ్ యాత్ర వివరాలను నేతలు.. అమిత్‌షా దృష్టికి తీసుకెళ్లారు. యాత్రలో తెదేపా, జనసేన నేతలు పాల్గొంటున్న విషయాన్ని తెలపగా.. మంచి పరిణామం అని ఆయన కితాబిచ్చినట్లు నేతలు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వివరాలను భాజపా నేతలు అమిత్‌షాకు అందజేశారు.

# రష్యా అధ్యక్షుడు పుతిన్ సంచలన ప్రకటన భారత్ కు క్యాన్సర్ వ్యాక్సిన్ ఉచితం

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 18 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

ప్రపంచవ్యాప్తంగా ఎంతో మందిని భయపెడుతున్న మహమ్మారి క్యాన్సర్. ఈ వ్యాధి పేరు వింటేనే సామాన్యుడి గుండెల్లో రైళ్లు పరిగెడుతాయి. వైద్య రంగం ఎంత అభివృద్ధి చెందినా, క్యాన్సర్ కు కచ్చితమైన, శాశ్వతమైన పరిష్కారం లేదా వ్యాక్సిన్ ఇప్పటివరకు అందుబాటులో లేదు. అయితే, ఈ పరిస్థితులను మార్చేస్తూ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒక సంచలన ప్రకటన చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఇది గనుక నిజమైతే, వైద్య చరిత్రలోనే ఇది ఒక సువర్ణ అధ్యాయం అవుతుంది. రష్యా శాస్త్రవేత్తలు క్యాన్సర్ వ్యాక్సిన్ తయారీలో తుది దశకు చేరుకున్నారని, త్వరలోనే ఇది అందుబాటులోకి వస్తుందని పుతిన్ ఇదివరకే ప్రకటించారు. అయితే, ఇప్పుడు అంతకంటే ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ వ్యాక్సిన్ తయారీ పూర్తయిన వెంటనే, దాన్ని మొట్టమొదటిగా భారతదేశానికి అందిస్తామని పుతిన్ వాగ్దానం చేసినట్లు తెలుస్తోంది. కేవలం అందించడమే కాకుండా, భారతీయ ఆసుపత్రులకు ఈ వ్యాక్సిన్ ను ఉచితంగా సరఫరా చేస్తామని చెప్పడం నిజంగా ఒక అద్భుతమైన విషయం. భారత్ మరియు రష్యా మధ్య ఎప్పటి నుంచో బలమైన స్నేహ సంబంధాలు ఉన్నాయి. కష్టకాలంలో భారత్ కు అండగా నిలవడంలో రష్యా ఎప్పుడూ ముందుంటుంది. రక్షణ రంగంలోనే




కాకుండా, ఇప్పుడు వైద్య రంగంలో కూడా భారత్ కు ఇంతటి భారీ సాయాన్ని అందించడానికి రష్యా ముందుకు రావడం ఇరు దేశాల మధ్య ఉన్న గాఢమైన మైత్రికి నిదర్శనం. ప్రధాని మోదీ మరియు పుతిన్ మధ్య ఉన్న సాన్నిహిత్యం వల్లే ఇది సాధ్యమైందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం క్యాన్సర్ చికిత్స సామాన్యుడికి అందుబాటులో లేని విధంగా ఖరీదైనదిగా మారింది. కీమోథెరపీ, రేడియేషన్ వంటి చికిత్సల కోసం లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఆస్తులు అమ్ముకున్నా ప్రాణాలు దక్కుతాయన్న గ్యారెంటీ లేని పరిస్థితి. ఇలాంటి సమయంలో రష్యా నుండి వస్తున్న ఈ క్యాన్సర్ వ్యాక్సిన్ కోట్లాది మంది పేద, మధ్యతరగతి ప్రజలకు వరంలా మారుతుంది. ఇది అందుబాటులోకి వస్తే, క్యాన్సర్ అనేది జలుబు, జ్వరం లాంటి సాధారణ వ్యాధిలా మారిపోయే అవకాశం ఉంది. ఈ వ్యాక్సిన్ ద్వారా లక్షలాది మంది ప్రాణాలు కాపాడుతుంది.

# సీఎం చంద్రబాబుకు ప్రతిష్టాత్మక అవార్డు

**– 'బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డుకు ఏపి సిఎంను ఎంపిక చేసిన ఎకనమిక్ టైమ్స్**

**– చంద్రబాబును ఎంపిక చేసిన అత్యంత ప్రముఖులతో కూడిన జ్యూరీ**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 18 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

దేశంలో ప్రముఖ దినపత్రిక ది ఎకనామిక్ టైమ్స్ అందించే అవార్డు



ఈసారి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును వరించింది. ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపార అనుకూల విధానాల అమలు, పారిశ్రామిక సంస్కరణలు, రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షిస్తున్నందుకు గానూ... 'బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు ఇస్తున్నట్టు ఎకనామిక్ టైమ్స్ ప్రకటించింది. మార్చిలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా ఈ అవార్డును ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రదానం చేయనున్నారు. ఈ అవార్డును దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ఆర్థిక నిపుణులు, న్యాయవేత్తలతో కూడిన అత్యున్నత స్థాయి జ్యూరీ ఎంపిక చేసింది. ఈసారి జ్యూరీలో భర్తీ గ్రూప్ ఛైర్మన్ సునీల్ భారతి మిట్టల్, జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఛైర్మన్ సజ్జన్ జిందాల్, కోటక్ మహీంద్రా బ్యాంక్ వ్యవస్థాపకులు ఉదయ్ కోటక్, నారాయణ హెల్త్ వ్యవస్థాపకులు డాక్టర్ దేవిశెట్టి, సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి, టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ నోయెల్ టాటా వంటి ప్రముఖులు సభ్యులుగా ఉన్నారు. జ్యూరీకి డెలాయిట్ సంస్థ సలహాదారుగా వ్యవహరిస్తోంది. ఈ అవార్డును గతంలో కేంద్రమంత్రులు అశ్విని వైష్ణవ్ (2024), ఎస్. జైశంకర్ (2023), నిర్మలా సీతారామన్ (2021), మహారాష్ట్ర మాజీ సీఎం దేవేంద్ర ఫడణవిస్ (2019), కేంద్ర మాజీ మంత్రి అరుణ్ జైట్లీ (2017), పీయూష్ గోయల్ (2015) వంటి వారు అందుకున్నారు. ప్రతిష్టాత్మక అవార్డు అందుకోవడంపై ప్రముఖులు, మంత్రి వర్గ సహచరులు ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

# సర్పంచ్ గా ఎన్నికైన మీసాల పార్వతమ్మను అభినందించిన మీసాల రామన్న బ్రదర్స్.

**– ఆదర్శ గ్రామానికి జూపల్లి కృష్ణారావు సహకరించాలని మీసాల రామన్న విజ్ఞప్తి.**

**– గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలి.**

**– ప్రధానమంత్రి చేతుల మీదుగా ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకునే విధంగా కృషి చేయాలి**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 18 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

వీపనగండ్ల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుటకు నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన మీసాల పార్వతమ్మ కృషి చేయాలని, తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న అన్నారు. గురువారం మీసాల పార్వతమ్మను వారి కుటుంబ సభ్యులను, మీసాల రామన్న కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీసాల రామన్న మాట్లాడుతూ... ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, యువ నాయకుడు జూపల్లి అరుణ్ బాబు ల సహకారంతో గ్రామానికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది, ప్రధానమంత్రి చేతుల మీదుగా ఉత్తమ గ్రామ సర్పంచ్



అవార్డు తీసుకువచ్చే విధంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రధానంగా గ్రామ మౌలిక సదుపాయాలకు ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి మీసాల రేణుక ఎల్లేష్, మీసాల రామన్న కుటుంబ సభ్యులు, సర్పంచ్ మీసాల పార్వతమ్మ కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఫెర్టిలైజర్ యాప్‌లిపై రైతులకు వివరించాలి





**– ఆయిల్ పామ్ పై అవగాహన కల్పించాలి**

**– ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**– ఫెర్టిలైజర్ యాప్ పై అవగాహన, ఆయిల్ పామ్ సాగుపై ఫెర్టిలైజర్ షాప్, ఐకేపీ ఫెర్టిలైజర్ డీలర్లు, వ్యవసాయ అధికారులకు కార్యక్రమం**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 18 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**

రైతులకు ఎరువుల సరఫరా విషయంలో ఇబ్బందులు దూరం చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ పై వివరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. ఫెర్టిలైజర్ యాప్ పై అవగాహన, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాల సాధనపై సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట రైతు వేదికలో ఫెర్టిలైజర్ షాప్, ఐకేపీ ఫెర్టిలైజర్ డీలర్లు, వ్యవసాయ అధికారులు, పీఏసీఎస్ కార్యదర్శులకు శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ తో ఉపయోగాలను రైతులకు వివరించాలని పేర్కొన్నారు. యాప్ వినియోగంతో రైతులకు ఎరువుల వివరాలు, ఎక్కడ అందుబాటులో ఉందో అనే సమాచారం తెలుస్తుందని, వారికి కేటాయించిన ఎరువులు అందుబాటులో ఉంటాయనే వివరాలు తెలుపాలని సూచించారు. ఎక్కడి నుంచి అయినా రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం వివరాలతో లాగిన్ అయితే వారికి పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. షాపుల యజమానులు యాప్ పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఒకరిని నియమించాలని, వారు రైతులకు యాప్ లో బుకింగ్ పై సహాయం చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ పెరగడం వల్ల రైతులకు అధిక లాభం జరగడంతో పాటు దేశానికి కూడా ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తిగా ఉన్న రైతుల వివరాలు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, ఏవో, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ సారి ఎల్లుపల్లి సర్పంచ్ గా గెలుపొందిన పూల బాలకృష్ణ రెడ్డి



మంచి తనానినికి మారుపేరు బాలకృష్ణ రెడ్డి గారు నిరుపేదలకు సహాయం చేయడం మరియు గ్రామ సమస్యలు తీర్చుట అంగన్వాడీ సెంటర్ నిర్వహణ స్కూల్ విద్యార్థుల చదువు పై ప్రత్యేక శ్రద్ధ అర్హులైన వారికి ఆసరా పింఛన్లు ఇప్పించడం బాలకృష్ణ రెడ్డి ప్రత్యేకత ఇలా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మరో సారి ప్రజలు ఆశీస్సులు ఇవ్వడం జరిగింది

# జాతీయ లోక్ అదాలత్.

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 18 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



డిసెంబర్ 21న తేదీన జాతీయ లోక్ అదాలత్ జరగనున్నది. చిన్న చిన్న కంపౌండబల్ కేసులలో కోర్ట్ చుట్టూ తిరుగుతున్న ప్రజలకి ఇదొక మంచి అవకాశం. రాజీ పడ దగిన కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు టౌన్ న్యూసెన్స్ కేసులు, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ దగిన కేసులలోని నిందితులు , ఫిర్యాదీదారులు సంబంధిత పోలీస్ స్టేషన్ ని లేదా న్యాయస్థానాన్ని నేరుగా సంప్రదించి రాజి పడవచ్చు .చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని , డబ్బులను వృధా చేసుకోవద్దు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి. పోలీస్ అధికారులు ప్రతి పోలీస్ స్టేషన్లో రాజీ పడ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పిస్తున్నారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని తెలియజేయడమైనది.

# బిజెపి పార్టీ కార్యాలయం ముట్టడించడానికి యత్నించిన కాంగ్రెస్

**కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలింపు**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 18 పుల్ల సాగర్ సిద్దిపేట రూరల్ రిపోర్టర్**



నేషనల్? హెరాల్డ్ కేసుకు సంబంధించి కాంగ్రెస్? అగ్రనేతలను బిజెపి వేధిస్తుందని డిసిసి సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు తుంకుంట ఆంక్ష రెడ్డి అన్నారు. శుక్రవారం పిసిసి ఆదేశాల మేరకు నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పై అక్రమంగా కేసులు పెట్టి బిజెపి ప్రభుత్వం వేధిస్తున్నందున రాష్ట్రవ్యాప్త బిజెపి కార్యాలయాల ముట్టడిలో భాగంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయం ముట్టడి చేసి ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈడి, ఐటీ లాంటి సంస్థలను వారి పార్టీ సంస్థలగా మార్చుకొని వాటిని ప్రతిపక్ష నాయకులను ఇబ్బంది పెట్టడానికి వాడుకుంటూ గవర్నమెంట్ సంస్థలను బిజెపి దుర్వినియోగం చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి ముత్యాల బుచ్చి రెడ్డి, జిల్లా ఆర్టీఏ మెంబెర్ సూర్య వర్మ , కౌన్సిలర్ రియాజుద్దీన్, నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి నాయిని నర్సింహా రెడ్డి , మద్దెల సోమేశ్వర రెడ్డి, తడూరి శ్రీనివాస్ గౌడ్, గజ్వేల్ ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ఏఎంసీ చైర్మన్ మోహన్, శ్రీధర్, ఏఎంసీ మిరుదొడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, గజ్వేల్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆజాద్, సిద్దిపేట పట్టణ మాజీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎల్లవ్వ, నాయకులు వంగరి నాగరాజు, నిజాముద్దీన్, ఇబ్రహీం, అహ్మద్, కనకరాజు, శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీజేపీకి వ్యతిరేకంగా నిరసన ర్యాలీ



**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 18 కరీంనగర్**

సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,కార్పోరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ తో పాటు నాయకులు కార్యకర్తలను అరెస్టు చేసిన పోలీసులు నేషనల్ హెరాల్డ్ కేసులో బీజేపీ రాజకీయ కక్షతో సోనియా గాంధీ రాహుల్ గాంధీ పై ఈడి అక్రమ కేసులు పెట్టి వేధించిన దానికి నిరసనగా కరీంనగర్ కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తా ( అంబేద్కర్ విగ్రహం)నుండి బీజేపీ ఎంపీ ఆఫీసుకు బయలుదేరిన ర్యాలీని పోలీసులు అడ్డుకుని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,కరీంనగర్ కార్పోరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ లతో పాటు నాయకులను కార్యకర్తలను అరెస్టు చేసి సిటిసికి తరలించారు.

# చిప్పలపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మా చెట్టి లక్ష్మణ్ ఘన విజయం

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 17 ముస్తాబాద్**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని గ్రామంలో చిప్పలపల్లి గ్రామ సర్పంచ్ గా మాచెట్టి లక్ష్మణ్ ఘన విజయం సాధించారు,

ఈ సందర్భంగా మా చెట్టి లక్ష్మణ్ మాట్లాడుతూ.. గ్రామ సర్పంచిగా గెలిపించి గ్రామానికి సేవ చేసుకునే అవకాశం కల్పించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, గ్రామంలో అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించే విధంగా, కృషి చేస్తానని అన్నారు.

# ఢిల్లీలో కాలుష్యానికి చెక్

**– నేటి నుండి కొత్త నిబంధనలు**

**మేకార్తి దినపత్రిక, న్యూ ఢిల్లీ:డిసెంబర్ 18**

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం అత్యంత తీవ్రస్థాయికి చేరి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంది ఈ క్రమంలోనే ఢిల్లీ ప్రభుత్వం కఠిన నియ మాలు తీసుకుంటుంది, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే లక్ష్యంతో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ స్టేజ్ 4 ఆం క్షలు అమలు చేయనుంది, ఈ ఆంక్షలు లో భాగంగా బీఎస్–6 ప్రమాణాలు లేని ఇంజన్ వాహనాల ప్రవేశం పై నేటి నుంచి ఢిల్లీలో సం పూర్ణ నిషేధం విధించింది.. అంతేకాకుండా, పొల్యూష న్ అండర్ కంట్రోల్ పీయూసీ,సర్టిఫికెట్ లేని వాహనాలకు పెట్రోల్ బంకు ల్లో ఇంధనం నింపవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయంతో ఢిల్లీ సరిహద్దు నగరాలైన గురుగ్రామ్, ఘజియాబాద్, ఫరీదాబాద్, నోయిడా నుంచి రోజూ రాకపోకలు సాగించే సుమారు 12 లక్షల వాహనాలపై ప్రత్యక్ష ప్రభావం పడనుంది. ఇందులో ఘజియాబాద్ నుంచి 5.5 లక్షలు, నోయిడా నుంచి 4 లక్షలు, గురుగావ్ నుంచి 2 లక్షల వాహనాలు ఉన్నట్లు అంచనా. ఈ నిబంధనలను పక్కాగా అమలు చేసేందుకు ప్రభుత్వం 126 చెక్‌పోస్టుల వద్ద 580 మంది పోలీసు సిబ్బందిని, 37 ఎన్‌ఫోర్స్‌మెంట్ బృం దాలను మోహరించింది. పెట్రోల్ బంకుల వద్ద పీయూసీ నిబంధనను పర్యవేక్షించేందుకు రవాణా, మున్సిపల్, ఆహార శాఖల అధికారులను నియమించా రు. ఇప్పటికే ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా పీయూసీ లేని వాహనాలను సులభంగా గుర్తించనున్నారు. శీతాకాలంలో ఢిల్లీ కాలుష్యంలో వాహనాల వాటా 25 శాతం వరకు ఉంటోందని అధ్యయనాలు తేల్చడంతో ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఢిల్లీలో ప్రాథమిక పాఠశాలలకు ప్రత్యక్ష తరగ తులను నిలిపివేయగా, కార్యాలయాలు 50 శాతం సిబ్బందితో



పనిచేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. కాగా, బుధవారం సాయంత్రం ఢిల్లీ గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 334గా 'చాలా పేలవం' కేటగిరీలో నమోదైంది. ఇదే అంశంపై ఇవాళ లోక్‌సభలో చర్చ జరగనుండగా, కేంద్ర పర్యావరణ మంత్రి భూపేం దర్ యాదవ్ సమాధానం ఇవ్వనున్నారు.

# చుంచనకోట గ్రామ ప్రజలు నీతి నిజాయితీకి నిదర్శనం.

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 18**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



మూడో విడత జరిగిన సర్పంచ్ ఎలక్షన్ లో చేర్యాల మండలంలోని చుంచనకోట గ్రామంలో ధన బల అధికార బలం చూపించకుండా ఏదైతే అంబేద్కర్ కలగన్నడో అది 100% చుంచనకోట గ్రామంలో రుజువు అయినది . ప్రజలే ఆదరించి ఓటుతోపాటు నోటు ఇవ్వాలని సిద్ధాంతాన్ని కాన్సిరాం ప్రతిపాదించిండో చుంచనకోట గ్రామంలో ప్రజలు నిరూపించారు. పార్టీ లను చూడకుండా ధనం చూడకుండా నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం చుంచనకోట గ్రామం ఆదర్శ గ్రామంగా నిలిచింది గొర్రె శ్రీనివాసు కు డబ్బులు ఇచ్చి సర్పంచి నిలబెట్టి గెలిపించుకున్నారు.

# రెండవసారి నాగపురి గ్రామ సర్పంచ్ గా విజయం.

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 18**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

నాగపురి గ్రామ సర్పంచ్‌గా తనను గెలిపించినందుకు గ్రామ ప్రజలందరికీ నూతన సర్పంచ్ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నికల్లో తనపై నమ్మకం ఉంచి, ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఆయన భావోద్వేగంతో పేర్కొన్నారు.

– ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిపై తన కార్యాచరణను ప్రకటించారు:

– అవినీతి రహిత పాలన: గ్రామంలో ఎటువంటి అక్రమాలకు, అవినీతికి తావు లేకుండా పారదర్శకమైన పాలన అందిస్తానని స్పష్టం చేశారు.

– సమానత్వం: కుల, మత, రాజకీయ విభేదాలకు అతీతంగా ప్రజలందరికీ సమానమైన పరిపాలన అందిస్తానని హామీ ఇచ్చారు.




– ప్రజా సేవ: గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ప్రతి సమస్యను ప్రజల చెంతకు వచ్చి పరిష్కరిస్తానని మాట ఇచ్చారు.

– "నాకు ఈ బాధ్యతను అప్పగించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను. అవినీతి లేని ఆదర్శ గ్రామంగా మన ఊరిని తీర్చిదిద్దడమే నా ప్రథమ ప్రాధాన్యత," అని అన్నారు.

# అక్రమాలకు తావులేని పాలనే నా లక్ష్యం:



**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 18**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

కడవెరుగు గ్రామ సర్పంచ్‌గా తనను గెలిపించినందుకు గ్రామ ప్రజలందరికీ నూతన సర్పంచ్ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నికల్లో తనపై నమ్మకం ఉంచి, ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఆయన భావోద్వేగంతో పేర్కొన్నారు.

– ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిపై తన కార్యాచరణను ప్రకటించారు:

– అవినీతి రహిత పాలన: గ్రామంలో ఎటువంటి అక్రమాలకు, అవినీతికి తావు లేకుండా పారదర్శకమైన పాలన అందిస్తానని స్పష్టం చేశారు.

– సమానత్వం: కుల, మత, రాజకీయ విభేదాలకు అతీతంగా ప్రజలందరికీ సమానమైన పరిపాలన అందిస్తానని హామీ ఇచ్చారు.

– ప్రజా సేవ: గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ప్రతి సమస్యను ప్రజల చెంతకు వచ్చి పరిష్కరిస్తానని మాట ఇచ్చారు.

– "నాకు ఈ బాధ్యతను అప్పగించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను. అవినీతి లేని ఆదర్శ గ్రామంగా మన ఊరిని తీర్చిదిద్దడమే నా ప్రథమ ప్రాధాన్యత," అని ఆయన పేర్కొన్నారు. ఈ విజయంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# ఆకునూరు గ్రామ సర్పంచి అభ్యర్థి కొమ్ము రవి ఘన విజయం.

**– అక్రమాలకు తావులేని పాలనే నా లక్ష్యం:**
**– గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపిన ఆకునూరు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి.**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 18**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



ఆకునూరు గ్రామ సర్పంచ్‌గా తనను గెలిపించినందుకు గ్రామ ప్రజలందరికీ నూతన సర్పంచ్ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నికల్లో తనపై నమ్మకం ఉంచి, ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఆయన భావోద్వేగంతో పేర్కొన్నారు.

– ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిపై తన కార్యాచరణను ప్రకటించారు:

– అవినీతి రహిత పాలన: గ్రామంలో ఎటువంటి అక్రమాలకు, అవినీతికి తావు లేకుండా పారదర్శకమైన పాలన అందిస్తానని స్పష్టం చేశారు.

– సమానత్వం: కుల, మత, రాజకీయ విభేదాలకు అతీతంగా ప్రజలందరికీ సమానమైన పరిపాలన అందిస్తానని హామీ ఇచ్చారు.

– ప్రజా సేవ: గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ప్రతి సమస్యను ప్రజల చెంతకు వచ్చి పరిష్కరిస్తానని మాట ఇచ్చారు.

–"నాకు ఈ బాధ్యతను అప్పగించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను. అవినీతి లేని ఆదర్శ గ్రామంగా మన ఊరిని తీర్చిదిద్దడమే నా ప్రథమ ప్రాధాన్యత," అని ఆయన పేర్కొన్నారు. ఈ విజయంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఎస్పి కోనరావుపేట మండల అధ్యక్షుడు

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 18**

కోనరావుపేట మండలంలో బహుజన్ సమాజ్ పార్టీ బి.ఎస్.పి కి భారీ షాక్ తగిలింది. బిఎస్పి మండల అధ్యక్షుడు కుమ్మరి దేవదాస్ ఆ పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం వేములవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. దేవదాస్‌కు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితుడనై పార్టీలో చేరినట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామిని అవుతానని ఆయన పేర్కొన్నారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడూ సముచిత స్థానం ఉంటుందని ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అందరం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# విజయం మనదే.

**– వీరన్న పేట సర్పంచ్ శైలజ శివ శంకర్ గౌడ్.**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 18**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**




వీరన్న పేట గ్రామ సర్పంచ్‌గా తనను గెలిపించినందుకు గ్రామ ప్రజలందరికీ నూతన సర్పంచ్ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నికల్లో తనపై నమ్మకం ఉంచి, ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఆయన భావోద్వేగంతో పేర్కొన్నారు.

– ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిపై తన కార్యాచరణను ప్రకటించారు:

– అవినీతి రహిత పాలన: గ్రామంలో ఎటువంటి అక్రమాలకు, అవినీతికి తావు లేకుండా పారదర్శకమైన పాలన అందిస్తానని స్పష్టం చేశారు.

– సమానత్వం: కుల, మత, రాజకీయ విభేదాలకు అతీతంగా ప్రజలందరికీ సమానమైన పరిపాలన అందిస్తానని హామీ ఇచ్చారు.

– ప్రజా సేవ: గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ప్రతి సమస్యను ప్రజల చెంతకు వచ్చి పరిష్కరిస్తానని మాట ఇచ్చారు.

# 69 ఏళ్లకు ఓటేసిన ఊరు





**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 18**

తలమడుగు మండలంలోని బరంపూర్ పంచాయతీకి జరిగిన తొలి ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పంచాయతీ ఏర్పడినప్పటి నుంచి గ్రామంలో పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో గత 69 ఏళ్లలో పంచాయతీ ఎన్నికలు జరగలేదు. తొలిసారిగా సర్పంచి పదవికి ఇద్దరు నామినేషన్ వేయడంతో ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చింది.. తొలి ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలను పూలతో అందంగా అలంకరించారు. గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.. కాంగ్రెస్ తరఫున సిడాం లక్ష్మణ్‌కు 728 ఓట్లు, భారాస మద్దతుదారు దేవ్‌రావుకు 1028 ఓట్లు వచ్చాయి. 300 ఓట్ల అధిక్యంతో దేవ్‌రావు గెలుపొందారు.

# ఈ మరకగాడు గురించి ప్రతి ఒక్కరు నిజాలు తెలుసుకోవాలి.

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 18
మతం మార్చుకున్న గొర్రెలకు సమ ఉజ్జీలుగా తయారవుతున్న సాయిబు భక్తులు.వేదాలలో, పురాణాలలో లేని సాయిబాబా దేవుడు ఎలా అయ్యాడు? నేను ముస్లిం ఫకీర్ అని స్వయంగా చెప్పిన సాయిబుకి హిందూ ధర్మానికి సంబంధం ఏమిటి? సాయి భక్తులారా.మీరు హిందూ మతానికి ఎలా దూరం అవుతున్నారు..అర్ధమౌతుందా?సాయి చనిపోయిన 50 ఏళ్ల తర్వాత ఎక్కిరాల భరద్వాజ అనే తాగుబోతు తప్పుడు కథ రాశాడు. దాని ఆధారంగా బాలచందర్ దగుల్‌బాజీ ఇడియట్ సాయిపై సినిమా తీశారు.అప్పటి నుంచి హిందువులకు "సాయి" అంటే పిచ్చి, మొదట సాయి, ఆ తర్వాత బాబా, ఆ తర్వాత గురువు, ఆ తర్వాత మన హిందూ దేవుళ్లను మింగుతున్న సాయిబాబాలి అనే మామూలు ముస్లిం సన్యాసి.దర్గా "గుడి" అయింది, శవము(సమాధి) "దేవుడు" అయింది.కృష్ణుడి భక్తులు "సాయి కృష్ణ" భక్తులు అయ్యారు.లక్ష్మీదేవి "సాయి లక్ష్మి" అయింది.దుర్గాదేవి "సాయి దుర్గ" అయింది.శ్రీరాముడు "సాయిరాం" అయ్యాడు.తిరుమల బాలాజీ "సాయి బాలాజీ" అయ్యాడు.వేద గణపతి "సాయి గణపతి" అయ్యాడు.తొందరలో కృష్ణుడు రాముడు బాలాజీ అందరూ పోయి సాయి మాత్రమే మిగులుతాడు.హనుమాన్ చాలీసా "సాయి చాలీసా" అయింది, లింగాష్టకం "సాయి అష్టకం" గా మారింది, వ్యాస పౌర్ణమి "సాయి పౌర్ణమి" అయింది దత్తాత్రేయ చరిత్ర "సాయి చరిత్ర"గా మారింది.తొందర్లో భగవద్గీత "సాయి గీత"గా మారబోతుంది.సాయిబాబా పుట్టింది 1838. సాయిబాబా చనిపోయింది,. 15, 1918. సాయిబాబా జీవితకాలం 80 సంవత్సరాలు మాత్రమే!ఈయన జీవితకాలం మొత్తం అల్లానే ఆరాధించాడు, సబ్ కా మాలిక్ ఏక్ హై, అని అల్లా మాలిక్ ఏక్ హై, అని




ప్రచారం చేసాడు, ఎక్కడా కూడా హిందూ దేవతల దగ్గర పూజలు చేసిన ఆనవాళ్ళు లేవు, సాయిబాబా చనిపోయిన తర్వాత ఆయనను ముస్లిం ఆచారం ప్రకారమే బొందపెట్టారు, ఇప్పటికీ షిర్డీలో నిజ సమాది ముస్లిం దర్గారూపంలోనే ఉంది, ఈయన అనారోగ్యంతో చనిపోయాడు, ఈయన చనిపోయి 102 సంవత్సరాలైంది, సమాజానికి చేసింది ఏమీలేదు, మరి కొందరి హిందువులకు దేవుడెలా అయ్యాడు అంటే తెలియదు అంటారు, మనకు ఎందరో దేవీ దేవతలుండగా ఈ ముస్లిం బాబా ను ఎందుకు తలనెక్కించుకోవడం? హిందూ ధర్మాన్ని ఎందుకు కల్తీచేయడం!

# ధర్నా ఎందుకు చేస్తున్నారో వారికే తెలియదు

**– రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 18
సిరిసిల్ల పట్టణంలోని బీజేపీ బిజెపి కార్యాలయం సమీపంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి మీడియాతో మాట్లాడుతూ.ఈరోజు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ జిల్లా పార్టీ కార్యాలయాల ముందు ధర్నా చేయాలని పిలుపునిచ్చిందట. అది ఎందుకో కాంగ్రెస్ పార్టీ వాళ్ళకే తెలియదు. ఈరోజు నేషనల్ హెరాల్డ్ కేసు ఏదైతే ఉందో అది వేసిన వ్యక్తి సుబ్రహ్మణ్యస్వామి దానికి బిజెపి పార్టీకి ఏమైనా సంబంధం ఉందా? లేదు. సుప్రీంకోర్టు ధర్మాసనం ఏం ఆర్డర్ ఇచ్చిందంటే ఒక్క ప్రైవేటు వ్యక్తి కేసు వేసిండో అందులో సుప్రీంకోర్టు ఏం ఆర్డర్ ఇచ్చింది. ప్రభుత్వ సంస్థల ద్వారా విచారణ చేయమని ఆర్డర్ ఇస్తే ప్రభుత్వ సంస్థలైన ఈడి దానికి సంబంధించిన సంస్థలు విచారణ ప్రారంభించాయి. అందులో భాగంగా ఆ విచారణలో ఉన్న వ్యక్తికి విచారణకు రావాలని నోటీస్ జారీ చేశాయి. ఆ నోటి జారీ చేసిన విధానం ఏంది అయితే ఉన్నదో.. ఎఫ్ఐఆర్ కాకుండా ఆ నోటీస్ జారీ చేయగా.. ఎఫైర్ చేసి జారీ చేయాలని నోటీసు ఇవ్వాలని కోర్టు పేర్కొంది. దానికి ధర్నాలు ఎందుకో నాకు అర్థం కాలే. ఆ కేసులో నిర్దోసులుగా కేసు గెలిస్తే సంబరాలు చేసుకోవాలి కానీ.. ఈ ధర్నాలు ఎందుకు అర్థం కాలేదు అంటూ మండిపడ్డారు. అధికార దుర్వినియోగ్యానికి పాల్పడుతుందని కాంగ్రెస్ పార్టీ తీరును తప్పుపట్టారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా చేస్తే బిజెపి నాయకులను పార్టీ కార్యాలయంలో బంధించడం ఎంతవరకు సమంజసం అంటూ




ప్రశ్నించారు అరెస్టు చేయడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు పొన్నాల తిరుపతిరెడ్డి మరియు సిరికొండ శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు జిల్లా కోశాధికారి ఆసాని రామలింగారెడ్డి జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజు రావు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి పల్లం అన్నపూర్ణ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ మరియు కొనరావుపేట మండలం మిరాల్కర్ బాలాజీ (ధర్మారం గ్రామ సర్పంచ్ ) వేములవాడ పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మరియు చందుర్తి మండల అధ్యక్షులు మోకిలే విజయేందర్ సిరిసిల్ల పట్టణ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి వైశాలి మరియు జిల్లా మరియు రాష్ట్ర పదాధికారులు అధికారులు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీ ఆర్ఎస్ పార్టీ సిపిఎం మరియు తెలుగుదేశం పార్టీ బలపరిచిన ధారారోహిణి తరుపున గెలిచిన వార్డు మెంబెర్స్ లందరికీ శుభాకాంక్షలు

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 18
మొన్న జరిగిన దమ్మపేట గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ, సిపిఎం పార్టీ, తెలుగుదేశం పార్టీ బలపరిచిన దారా రోహిణి తరుపున గెలిచిన వార్డ్ నెంబర్ లందరూ కి శు భాకాంక్షలు తెలియజేశారు, అదేవిధంగా ఓడిపోయినటువంటి వారు అధైర్య పడద్దని ఓ టమీతోనే తర్వాత విజయం వస్తుందని అని చెప్పడం జరిగింది.
ద మ్మపేట గ్రామపంచాయతీలో ఇచ్చినటువంటి వాగ్దానాలను అయితే నేమి దమ్మపేట గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క ఇంటికి పన్నులు కట్టవలసిన అవసరం లేదని అటువంటి చెప్పినటువంటి దాన్ని కూడా ప్రతి ఒక్క ఇంటికి ఈ ఐదు సంవత్సరాలు బిల్లు కట్టించుకోకుండా ప్రజలకు ఉపయోగపడేలాగా ప్రశ్నించే గొంతుకు అవుతామని, గెలిచిన వార్డ్ నెంబర్లు దీన్ని ప్రశ్నించాలని ప్రజల పక్షాన నిలబడాలని చెప్పడం జరిగింది. ముఖ్యంగా అధికారం లేకపోయినా మనం గెలుస్తున్నామనే సమాచారం తెలుసుకుని ఇంటిలిజెంట్ రిపోర్టుతో ఇక్కడ సర్పంచ్ ఎన్నిక ఎమ్మెల్యే ఎన్నిక అనే విధంగా జరిగింది దమ్మపేట గ్రామపంచాయతీ అని తెలుసుకోవాల్సిందిగా చెబుతున్నాం అని చెప్పారు. అదేవిధంగా దమ్మపేట



గ్రామంలో ఇస్తానన్నటువంటి డబల్ బెడ్ రూమ్ ఇల్లునయితేనేమి ఎన్నికల హామీలు వాగ్దానం చేసిన ప్రతి ఒక్క హామీ అమలయ్యే ప్రజల పక్షాన ఉండి పోరాడుతామని తెలియజేశారు అదేవిధంగా దమ్మపేట గ్రామంలో 240 ఓట్లు వస్తే విజయం మనదేనని ఒకసారి ఆలోచించాల్సిన బాధ్యత కూడా అధికార పార్టీకి ఉందని మా దమ్మేంటో నిరూపించామని చెప్పారు. మాకు ఓట్లు వేసిన ప్రతి ఒక్క దమ్మపేట గ్రామపంచాయతీ ఓటర్లకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దారా రోహిణి, ధారా యుగంధర్, మోరంపూడి శ్రీనివాసరావు, దారా మల్లికార్జునరావు, వలి పాషా, రూప రాంబాబు, ఉయ్యాల లక్ష్మీనారాయణ, గోల భవాని కృష్ణ యాదవ్, పసుమర్తి కుసుమాంబ, దారా రమేష్, పాకనాటి శ్రీనివాసరావు, అబ్దుల్ జిన్నా, సున్నం శ్రీనివాసరావు, జలగం మనోజ్ తదితరులు పాల్గొన్నారు

# ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో ఉద్యోగం సంపాదించిన కెవిఆర్ కళాశాల ఎన్సిసి విద్యార్థి అయితబోయిన ఆకాంక్ష్

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 18
కెవిఆర్ కళాశాలలో 2020 23 విద్యా సంవత్సరంలో బీఎస్సీ ఎంపీసీ పూర్తి చేసిన అయితబోయిన ఆకాంక్ష్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో ఫ్లయింగ్ ఆఫీసర్ ఉద్యోగాన్ని సంపాదించాడు కళాశాల ఎన్సిసి విభాగంలో సి సర్టిఫికెట్ సాధించడం వల్ల సీడీఎస్ ఎగ్జామ్ లేకుండా డైరెక్టు ఎంట్రీ స్కీం ద్వారా ఎస్ ఎస్ బి ఇంటర్వ్యూలో పాల్గొని ఈ ఉద్యోగాన్ని సంపాదించానని ఆకాంక్ష్ తెలియజేశాడు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీ ఎం ఎం వి వై స్వామి ఆకాంక్ష్ ను అభినందించారు కళాశాల ఎన్సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ పులి రజనీకాంత్ మాట్లాడుతూ కె వి ఆర్ కళాశాల ఎన్సిసి విభాగం లోని ఒక విద్యార్థి ఇండియన్ ఎయిర్ఫోర్స్ లో జాబ్ సంపాదించడం కళాశాలకే గర్వకారణం అని దీనిని అందరూ స్ఫూర్తిగా తీసుకొని ఎన్సిసి ఉపయోగాన్ని గ్రహించి ఎన్సిసి లో చేరాలని విద్యార్థులకు సూచించారు కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ఆకాంక్ష్ ను అభినందించారు అనంతరంకళాశాల ఎన్సిసి విభాగం ఆధ్వర్యంలో ఆకాంక్ష్ ను ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆకాంక్ష్ కళాశాల ఎన్సిసి విభాగానికి కళాశాలకు కృతజ్ఞతలు తెలియజేశారు



# నందిగామ ఉప ఖజానా శాఖ విశ్రాంత ఉద్యోగస్తులు అఖిలభారత పెన్షనర్స్ డే ఘనంగా జరుపుకొన్నారు

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 18
నందిగామ ఉప ఖజానా శాఖ పరిధిలోని విశ్రాంత ఉద్యోగస్తులు అఖిలభారత పెన్షనర్స్ డే ఘనంగా జరుపుకొన్నారు ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన సంఘ అధ్యక్షులు వెచ్చ ఉమామహేశ్వర గుప్తా పెన్షనర్ల కొరకు డి.స.నకారా అందించిన సేవలను కొనియాడారు చారిత్రాత్మక తీర్పు ఇచ్చిన శ్రీ వైవి చంద్ర చూడ్ చీఫ్ జస్టిస్ నాయకత్వములో తీర్పునిచ్చిన సుప్రీంకోర్టు బెంచ్ కి ధన్యవాదాలు తెలియజేశారు ఈ సభలో మండాది వెంకటేశ్వర్లు సిహెచ్ అప్పయ్య సుదర్శనం తదితరులు ప్రసంగిస్తూ వీరిని వారి సేవలను ఎంతో కూలి ఆడారు ఈ కార్యక్రమంలో జేష్ఠ విశ్రాంత ఉద్యోగస్తులు శ్రీ యు ధర్మారావు సిహెచ్ మదనమోహన్రావు జి సైదులు విశ్రాంత ఉద్యోగస్తులు సన్మానించుకున్నారు అనేక మంది విశ్రాంత ఉద్యోగస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు
అనంతరం పాల్గొన్న విశ్రాంత ఉద్యోగస్తులు అందరికీ శాకాహార విందు ఏర్పాటు చేయటం జరిగింది



# బాల వివాహాల నిరోధక చట్టంపై అవగాహన

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 18



" బాల్ వివాహ్ ముక్త్ భారత్ " వంద రోజుల ప్రణాళికలో భాగంగా కరీంనగర్లోని ఓల్డ్ హైస్కూల్లో బుధవారం రోజున బాల వివాహాల నిరోధక చట్టం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు చట్టంలోని అంశాలపై , వివాహ వయసు , అర్హతపై పూర్తి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్ , డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ నుండి సాదినేని రమేష్ ప్రధానోపాధ్యాయురాలు వసుంధర , పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మామిడిపల్లి సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి,ఉప సర్పంచ్ కాసర్ల పవిత్ర

**కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 18 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి,ఉప సర్పంచ్ కాసర్ల పవిత్ర వార్డు సభ్యులు బెదిరే మహిపాల్,కులేరి రవి,నంద్యాడపు రజిత,లోకుర్తి శంకర్ లు
రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరారు.. ఈ సందర్భంగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశీ వారిని ఘనంగా సత్కరించారు.గ్రామాలతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని తెలిపారు..నూతన పాలకవర్గానికి తన వంతు సహాయ సహకారలు అందిస్తామని తెలిపారు..



# ప్రమాణ స్వీకారం ముందే నీలోజిపల్లిలో ఆలయాభివృద్ధికి శ్రీకారం

**– సర్పంచ్ అనుముల భాస్కర్**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 18
సిరిసిల్ల జిల్లా ప్రతినిధి
నీలోజిపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అనుముల భాస్కర్ గ్రామ అభివృద్ధి దిశగా తొలి అడుగును బలంగా వేశారు. గ్రామంలోని పోచమ్మ దేవాలయం సహా అన్ని ఆలయాలను సర్పంచ్ భాస్కర్ పాలకవర్గ సభ్యులు మరియు గ్రామ ప్రజలతో కలిసి పరిశీలించారు. ఆలయాల ప్రస్తుత స్థితిగతులను తెలుసుకొని, అసంపూర్తిగా నిలిచిపోయిన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనే లక్ష్యంతో చర్యలు ప్రారంభించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రమాణ స్వీకారం చేయకముందే అమలు చేయడం సర్పంచ్ భాస్కర్ ప్రత్యేకతగా గ్రామస్థులు కొనియాడుతున్నారు. గ్రామ దేవాలయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా గ్రామ ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పటిష్టం చేయాలనే ఆయన ఆలోచనలకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది.గ్రామ అభివృద్ధి, దేవాలయాల పరిరక్షణలో సర్పంచ్ చూపుతున్న చొరవను గ్రామ పెద్దలు, యువత, మహిళలు ప్రశంసిస్తూ, ఇలాగే ప్రజల మధ్య ఉండి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. నూతన సర్పంచ్ నాయకత్వంలో నీలోజిపల్లి గ్రామం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# అధైర్య పడొద్దు.. భవిష్యత్ మనదే..

**– గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపు చివరి అంచు వరకు పోరాడిన గులాబీ సైనికులు అధైర్య పడవద్దు అని సూచించిన**

**– డి.బి.నాగభూషణం( మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ – జోగిపేట )భవిష్యత్తు అంతా మనదే...**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 18

తెలంగాణ ప్రజల గుండెల్లో గులాబీ జెండాకీ ప్రత్యేక స్థానం, అభిమానం ఉందనడానికి గెలిచిన మన పార్టీ సర్పంచులు, వార్డుసభ్యులే నిదర్శనం అని చెప్పొచ్చు.. తెలంగాణ పరిధిలోని గ్రామపంచాయతీలలో బీఆర్ఎస్ పార్టీకి బలమైన బలగం ఉంది. ప్రజల ఆదరణ పెద్ద ఎత్తున కలిగి ఉంది, అందుకు నిదర్శనమే ఫలితాలు సాధించగలిగాం. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నిరాశ నిస్పృహలకు లోను కావద్దు. ఎన్నికలంటే గెలుపోటములు సహజం.కానీ ఫలితాల నుంచి విశ్లేషణలతో పాఠం నేర్చుకొని.. మళ్లీ కొత్త పోరాటానికి సిద్ధం కావడం యోధుల లక్షణం. అందుకే గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన.. ఓటమి చెందిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు.. పార్టీ కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలు, సహకరించిన ప్రజలు ఎవరూ కూడా ఆవేదన చెందవద్దు. ఎందుకంటే ఎన్నికలంటే ఎన్నో అంచనాలు ఉంటాయి. అన్నింటిని అధిగమించి ప్రజల మనసు గెలుచుకోవడం ముఖ్యం.అందుకే



బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అందరూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి అభిమానాలు మరింతగా పొందాల్సిన బాధ్యత మనకు ఉంది.ముఖ్యంగా పార్టీ పరంగా గెలిచిన సర్పంచులు,వార్డు సభ్యులు ప్రజలు మన పార్టీపై మనపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా.. గ్రామాల ప్రజలకు శక్తి వంచన లేకుండా సేవ చేయాలి. వారికీ కష్టాల్లో తోడుగా ఉండి.. సమస్యలను పరిష్కరించి.. సంతోషంలో భుజం తట్టి ప్రోత్సహించాల్సిన కర్తవ్యం మనపై ఉంది. అలాగే ఓడిపోయిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆవేదన చెందవద్దు.ప్రజల అభిమానం మరింతగా చూరగొనేందుకు ప్రయత్నం చేయాలి.మనల్ని అభిమానించి గెలుపు అంచు వరకు తీసుకొచ్చిన కార్యకర్తలకు అండగా నిలబడి వారికి సేవ చేసుకోవాలని వారు అన్నారు గ్రామపంచాయతీ ఎలక్షన్లో రిజల్ట్ చూస్తే త్వరలో రాబోయే మున్సిపల్ ఎలక్షన్లో గాని ఎమ్మెల్యే ఎలక్షన్ గాని బిఆర్ఎస్ జండా ఎగరవేయడం కాయంఅని అన్నారు భవిష్యత్తులో మళ్లీ బి ఆర్ ఎస్ గవర్నమెంట్ ఏర్పాటు అయి పూర్వ వైభవం వస్తుందని సంతోషం వ్యక్తం చేశారు

## బి ఆర్ ఎస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన కొనుసోతు ధనలక్ష్మిని శాలువాతో సత్కరించి అభినందించిన సున్నం నాగమణి,: బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 18



దమ్మపేట మండలం లచ్చపురం గ్రామంలో రాసూరుపల్లి గ్రామపంచాయతీ లో, బీ ఆర్ ఎస్ పార్టీ మద్దతు గెలుపొందిన కొనుసోతు ధనలక్ష్మి ని శాలువాతో సత్కరించి , అభినందించిన, బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు ములకలపల్లి మాజీ జడ్పీటీసి సున్నం నాగమణి

# మినీ జాబ్ మేళా

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 18

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట లో 18/12/25 ఉదయం 9 గంటలకు ఐ టి సి మరియు ప్రథమ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మేము సైతం ఫౌండేషన్ వారి సహకారంతో దమ్మపేటలోని వాసవి క్లబ్ భవనం నందు దమ్మపేట మరియు అశ్వరావుపేట పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ యువకుల కోసం జాబ్ మేళా నిర్వహిస్తున్నాము,18 నుంచి 35 సంవత్సరాల వయసు కలిగి ఉండి 8,9,10 ఇంటర్ ఐటిఐ డిగ్రీ డిప్లమా చదువుకున్నటువంటి నిరుద్యోగ యువతీ యువకులకు భద్రాచలంలోనే 45 రోజులు పాటు ఉచిత శిక్షణ ఇచ్చి ఈ క్రింది పేర్కొన్నటువంటి ప్రైవేట్ రంగాలలో ఉద్యోగాలు కల్పిస్తున్నాము ఎలక్ట్రిషన్ మరియు సోలార్ బ్యూటీ పార్లర్ నర్సింగ్ హోటల్ మేనేజ్మెంట్ మెకానికల్ మొదలగు రంగాలలో ఉచిత శిక్షణ ఇచ్చి శిక్ష అనంతరం ఉద్యోగాలు కల్పిస్తున్నాము,శిక్షణ సమయంలో ఉచిత హాస్టల్ మరియు భోజన వసతి కూడా కలదు ఉచిత స్టడీ మెటీరియల్స్ మరియు యూనిఫామ్, షూస్,బ్యాగ్స్ కూడా అందిస్తున్నాము కాబట్టి నిరుద్యోగ యువతీ,యువకులందరూ దమ్మపేటలోని వాసవి క్లబ్ భవన నందు రేపు జరిగేటటువంటి ఈ ఉద్యోగం మేళకు తమ జిరాక్స్ సర్టిఫికెట్ తోహాజరై నిరుద్యోగ యువకులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరని ప్రతం ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్ వెంకట్రావు మరియు మేము సైతం ఫౌండేషన్ నిర్వాహకులు తంబల్ల రవి ఒక ప్రకటనలలో తెలిపారు. పూర్తి సమాచారం కోసం9542823871 9177641543 నెంబర్ కి సంప్రదించగలరు

## విజయవాడలో స్పార్క్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో అండర్ -16 విభాగం జిల్లా స్థాయి చెస్ ఛాంపియన్షిప్ పోటీలలో కాకతీయ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభ

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 18

విజయవాడలో స్పార్క్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో అండర్ -16 విభాగం జిల్లా స్థాయి చెస్ ఛాంపియన్షిప్ పోటీలలో కాకతీయ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభ ఈ నెల 14వ తేదీన విజయవాడలో స్పార్క్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో అండర్ -16 విభాగం జిల్లా స్థాయి చెస్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించబడినాయి. ఈ



పోటీలలో స్థానిక కాకతీయ విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచారు పోటీల ఫలితాలు ఇలా ఉన్నాయి అండర్ 7 విభాగంలో తాటి దేవన్ని (అపోలో స్కూల్) ప్రథమ స్థానం సాధించారు అండర్ 9 విభాగంలో తాటి తుషార (అపోలో స్కూల్) తృతీయ స్థానం అలాగే అండర్ 9 విభాగంలో ముహిబ్ అర్హామ్(కాకతీయ సీబీస్ ఈ ) ద్వితీయ స్థానం సాధించారు అండర్ 13 విభాగంలో బత్తుల హర్షిత్ (కాకతీయ సీబీస్ ఈ) తృతీయ స్థానం పొందారు కాకతీయ విద్యాసంస్థల విద్యార్థులు ఈ పోటీలలో మొత్తం ఆరు రౌండ్లు ఆడి విజయాన్ని సాధించడం విశేషం విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ కాపా రవీంద్రనాథ్ శ్రీమతి భారతి డైరెక్టర్లు శ్రీ కార్తికేయ కాపా శ్రీమతి సుష్మా కాపా ప్రిన్సిపాల్ శ్రీ సత్యమూర్తి ప్రధానోపాధ్యాయులు రాఘవులు ఉపాధ్యాయ బృందం మరియు చెస్ కోచ్ టి. త్రివేణి అభినందనలు తెలియజేశారు భవిష్యత్తులో కూడా ఇలాంటి మరెన్నో విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు

# అంగన్వాడీ టీచర్లకు 5జి స్మార్ట్ ఫోన్ల పంపిణీ చేశారు

**– ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 18

నందిగామ పట్టణం కాకాని నగర్లో ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీసెస్ (ఐసీడీస్) శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు 5జి స్మార్ట్ ఫోన్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి కూటమి నేతలు మరియు అధికారులతో కలిసి పంపిణీ చేశారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ అంగన్వాడీ సేవలను మరింత సమర్థవంతంగా పారదర్శకంగా అమలు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ స్మార్ట్ ఫోన్లను అందిస్తున్నదని తెలిపారు ఈ ఫోన్లలో పోషణ ట్రాకర్ మరియు బాల సంజీవిని యాప్ల ద్వారా గర్భిణీలు బాలింతలు చిన్నారుల ఆరోగ్యం పోషణ వివరాలు సేవల అమలు స్థితిని అంగన్వాడీ టీచర్లు నేరుగా నమోదు చేయవచ్చని చెప్పారు అంగన్వాడీ కేంద్రాలలో జరుగుతున్న ప్రతి కార్యక్రమం డిజిటల్గా నమోదు కావడం వల్ల పనితీరులో నాణ్యత పెరగడంతో పాటు ప్రభుత్వానికి తక్షణ సమాచారం అందుతుందని దీని ద్వారా సేవలలో జవాబుదారీతనం మరింత



మెరుగుపడుతుందని ఆమె వివరించారు. బాలల ఆరోగ్యం పోషణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఐసీడీస్ సిడిపిఓ లక్ష్మీ భార్గవి ఐసీడీస్ శాఖ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

## గ్రామస్తుల సహకారంతో 103 ఏళ్ల వృద్ధురాలి ఓటు హక్కు వినియోగం

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 18



మీర్జాపూర్ గ్రామంలో ప్రజాస్వామ్యానికి గర్వకారణమైన ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన 103 సంవత్సరాల గూళ్ల రాధమ్మ గ్రామస్తుల సహకారంతో పోలింగ్ కేంద్రానికి చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వృద్ధాప్యాన్ని లెక్కచేయకుండా ఓటు వేసిన రాధమ్మ అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆమెను అభినందిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థపై ఆమెకు ఉన్న నమ్మకాన్ని ప్రశంసించారు. వృద్ధుల భాగస్వామ్యం ఎన్నికల ప్రక్రియకు మరింత బలాన్నిస్తుందనే సందేశాన్ని ఈ ఘటన స్పష్టంగా చాటింది.

## ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పట్లూరి శివశేఖర్ అన్న గారి ఆదేశానుసారం

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 18



"మృతి చెందిన కుటుంబానికి 5000/-రూపాయలు ఆర్థిక సహాయం" సంగారెడ్డి జిల్లా:-జోగిపేట పట్టణంలో ముదిరాజ్ సంఘంకు చెందిన మహిళా సోదరిమణి పెద్దలు శ్రీమతి"శ్రీ ఎక్లాలస్పురం పోచమ్మ"నిన్న సాయంత్రం:-(5) గంటల సమయంలో స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న జోగిపేట పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు"పట్లూరి శివశేఖర్"అన్నగారిఆదేశానుసారం మృతి చెందిన"ఎక్లలాస్పురం పోచమ్మ"ఇంటి వద్దకు వెళ్లి వారి కూతురు"స్వరూప"కు 5000/-రూపాయలుఆర్థిక సహాయం అందించడం జరిగింది. అమె మృతికి ముదిరాజ్ సంఘం ప్రక్షాన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరుస్తున్నాం..ఆ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని మనసారా కోరుకుంటు...

కార్యక్రమంలో:-తుపాకుల సునీల్ కుమార్, నరేష్,మహేష్, నర్సింలు,కొత్త శాంతమ్మ,నరసమ్మ, సత్యమ్మ,మానయ్య రా%శీ%చందర్ వీరేశం,శ్రీను, తదితర ముదిరాజ్ కులబంధువులు కాలనీ కి చెందిన పెద్దలు,మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.

## రోడ్లపై ట్రాఫిక్ నియమాలు పాటించండి వాహనదారులు సేఫ్ రైడింగ్ కోసం హెల్మెట్ ని ధరించండి అని ప్లకార్డులతో విజ్ఞప్తి చేశారు

**– నందిగామ ట్రాఫిక్ ఎస్ఐ నరేష్**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 18

విజయవాడ సి పి రాజశేఖర్ బాబు ఐపీఎస్ డిసిపి ట్రాఫిక్ షేక్ షరీన్ బేగం ఐపీఎస్ ఆదేశాల మేరకు నందిగామ ట్రాఫిక్ పోలీసులు మరియు విద్యార్థులు హెల్మెట్ పై గాంధీ సెంటర్లో ప్రయాణిస్తున్న వాహనదారులకు బుధవారం ఉదయం అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై మాట్లాడుతూ వాహనదారుల్లో భద్రతా చైతన్యం ముఖ్యమన్నారు. ఈ క్రమంలో గాంధీ సెంటర్లో హెల్మెట్ తప్పనిసరిగా ధరించి విజ్ఞప్తి చేశారు ప్రయాణించి సమయంలో వెనుక వ్యక్తి కూడా హెల్మెట్ ధరించి ప్రయాణించడం క్షేమమని తెలిపారు ట్రాఫిక్ నియమాలు పాటించండి సురక్షితమైన ప్రయాణం చేయండి హెల్మెట్ ధరించండి అని విద్యార్థులు నగరంలో స్లొగన్స్ ఇస్తూ డోంట్ ఫర్గెట్ హెల్మెట్ మస్ట్ డ్రైవింగ్ నెక్స్ట్ అని నినాదాలు చేశారు వాహనదారుల్ని ఆపి విద్యార్థులు హెల్మెట్ ధరించమని కోరుతున్నారు




# పంచాయతీల్లోనూ.. క్రాస్ ఓటింగ్




సార్వత్రిక ఎన్నికల్లో లోక్సభ, అసెంబ్లీ స్థానాలకు ఒకేసారి పోలింగ్ జరిగినప్పుడు క్రాస్ ఓటింగ్ చూస్తుంటాం.. ఎమ్మెల్యే, ఎంపీలుగా వేర్వేరు పార్టీల అభ్యర్థులను గెలిపించిన తీరు తెలిసిందే.. తాజాగా పంచాయతీ ఎన్నికల్లోనూ పలు చోట్ల క్రాస్ ఓటింగ్ స్పష్టంగా కనిపించింది. పార్టీల గుర్తుతో సంబంధం లేకున్నా ఆ పార్టీల మద్దతుతో బరిలో నిలిచారు. వారిలో వార్డు సభ్యులుగా ఒకరిని గెలిపిస్తే సర్పంచిగా మరో పార్టీ అభ్యర్థికి ఓటేసి ఆశ్చర్యపరిచారు. రెండో విడత జరిగిన ఎన్నికల్లో మచ్చుకు కొన్ని పంచాయతీలను పరిశీలిస్తే.. బేలలో 12 వార్డులు.. ఇక్కడ భారాస 4, కాంగ్రెస్ 3, భాజపా 3, స్వతంత్రులు 2 స్థానాల్లో గెలుపొందారు. సర్పంచి పదవికి వచ్చేసరికి భారాసకు చెందిన భాగ్యలక్ష్మీ ఎన్నికయ్యారు.జైనథ్ మండలం సాంగ్వి పంచాయతీలో ఎనిమిది వార్డుల్లో భారాస 6, భాజపా మద్దతుదారులు 2 కైవసం చేసుకున్నారు. కాంగ్రెస్కు ఒక్క వార్డు రాలేదు. కానీ, అంచనాలు తలకిందులయ్యాయి. కాంగ్రెస్ మద్దతుతో బరిలో నిలిచిన నితిన్ గెలుపొంది ఆశ్చర్యపరిచారు.తాంసి మండలం పొన్నారిలో 10 వార్డులు. ఇందులో కాంగ్రెస్ 3, భాజపా 2, భారాస 2, స్వతంత్రులు 3 చోట్ల విజయకేతనం ఎగరవేశారు. సర్పంచికి వచ్చేసరికి భాజపా మద్దతుదారు తలార్ల భూమన్న గెలుపొందారు. భీంపూర్ పరిధిలోని అంతర్గాంలో ఎనిమిది వార్డుల్లో భాజపా 3, భారాస 5 చోట్ల కైవసం చేసుకుంది. సర్పంచిగా మాత్రం భాజపా మద్దతుదారు రాకేష్యాదవ్ ఎన్నికయ్యారు. ఇదే మండలం పిప్పల్కోటిలో భారాస 5, కాంగ్రెస్ 4, భాజపా మద్దతుదారు 1 వార్డు స్థానం కైవసం చేసుకున్నారు. కాంగ్రెస్ తరపున పోటీ చేసిన దాసరి రమేష్ను విజయం వరించింది.

# కాంతార చాప్టర్ 1 ఈసారి తెలుగు బిజినెస్ ఎంత?



కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి లీడ్ రోల్ లో తెరకెక్కిన కాంతార మూవీ ఎలాంటి హిట్ అయిందో అందరికీ తెలిసిందే. చిన్న చిత్రంగా కొన్నాళ్ల క్రితం విడుదలైన ఆ సినిమా పెద్ద విజయం సాధించింది. దాదాపు రూ.400 కోట్లకు పైగా రాబట్టి బాక్సాఫీస్ వద్ద ఓ రేంజ్ లో అలరించింది. ఇప్పుడు ఆ మూవీకి ప్రీక్వెల్ రూపొందుతోంది.కాంతార చాప్టర్ 1గా వస్తున్న ఆ సినిమా షూటింగ్ ఇప్పటికే కంప్లీట్ అయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుండగా.. అక్టోబర్ 2వ తేదీన థియేటర్స్ లో విడుదల కానుంది. కన్నడతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, బెంగాలీ, ఇంగ్లీష్ భాషల్లో రిలీజ్ కానుండగా.. రూ.200 కోట్లతో రూపొందించినట్లు తెలుస్తోంది.రూ.16 కోట్లతో నిర్మించిన మొదటి భాగంతో పోలిస్తే.. ప్రీక్వెల్ బడ్జెట్ అనేక రెట్లు ఎక్కువ. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో బిజినెస్ కూడా అదే రీతిలో జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఏపీ, తెలంగాణలో హక్కుల కోసం దాదాపు రూ.100 కోట్లకు పైగా అమ్ముడుపోయినట్లు సమాచారం. ఇది కొన్ని హీరోల సినిమాల బడ్జెట్ తో సమానం.నైజాంలో రూ.40 కోట్లు, ఉత్తరాంధ్రలో రూ.45 కోట్లు, సీడెడ్ లో రూ.15 కోట్లకు రైట్స్ అమ్ముడైనట్లు ప్రచారం జరుగుతోంది. అయితే తొలి భాగం సూపర్ సక్సెస్ కావడంతో ఆడియన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి. మేకర్స్ కూడా వాటిని ఫుల్ గా పెంచుతున్నారు. అందుకే ప్రీక్వెల్ గా భారీ స్థాయిలో బిజినెస్ జరిగినట్లు అర్థమవుతోంది.అయితే అప్పట్లో కాంతార మూవీకి తెలుగు రాష్ట్రాల్లో బిజినెస్ రూ.2 కోట్లకు పైగా జరిగింది. బ్రేక్ ఈవెన్ టార్గెట్ రూ.2.30 కోట్లుగా ఫిక్స్ అవ్వగా.. కాంతార మూవీ రూ.58.60 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. రూ.29.62 కోట్ల షేర్ ను సొంతం చేసుకోవడంతో సినిమాను రిలీజ్ చేసిన గీతా ఆర్ట్స్ సంస్థ ఓ రేంజ్ లో లాభాలను అందుకుంది.ఇప్పుడు ప్రీక్వెల్ బ్రేక్ ఈవెన్ మార్క్ ను అందుకోవాలంటే రూ.170 కోట్ల గ్రాస్ వసూలు చేయాలని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. పాజిటివ్ మౌత్ టాక్ ఫుల్ పాజిటివ్ గా వస్తే అది సాధ్యమవ్వడం సులభమే. అయితే పవన్ కళ్యాణ్ ఓజీ మూవీ రిలీజ్ అయిన వారం రోజులకు కాంతార ప్రీక్వెల్ రానుంది. మరి ఎలాంటి వసూళ్లు సాధిస్తుందో.. ఎంతటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

# మరో ఉద్యోగం వెతుక్కోవాలేమో అనుకున్నా!



కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ ఇప్పుడో సంచలనం. వరుసగా పాన్ ఇండియా చాన్సులందుకుంటూ తానో బ్రాండ్ గా వెలిగిపోతుంది. సప్తసాగరాలు చిత్రం తర్వాత సౌత్ లో వచ్చిన అసాధారణ గుర్తింపుతోనే ఇది సాధ్యమైంది. నటిగా ఊహించని అవకాశాలే అందుకుంటుంది. -కాంతార చాప్టర్ 1-డ్రాగన్,-టాక్సిక్- ఇవన్నీ ఆన్ సెట్స్ లో ఉన్న చిత్రాలు. త్వరలో మురగదాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న -మద రాసి-తోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. వీటికంటే ముందే కన్నడలో కొన్ని సినిమాలు చేసింది.తెలుగులో -అప్పుడో ఇప్పుడో ఎప్పుడో- అంటూ మరో సినిమా కూడా చేసింది. అమ్మడి అందం , అభినయానికి సౌత్ ఇండస్ట్రీ ఫిదా అయింది. ట్యాలెంట్ తో బ్యూటీ కూడా కలిసి రావడంతో గొప్ప అవకాశాలు అందుకోల్గుతుంది. అయితే ఇలా వరుసగా అవకాశాలు అందుకోవడం తన వరకూ ఓ లక్కీ గాళ్ గానే చెప్పుకొచ్చింది. సప్తసాగరాలు దాటకుండా మరో సినిమా గురించి మాట్లాడం ఎంత మాత్రం భావ్యం కాదంది. ఆ సినిమాతో వచ్చిన గుర్తింపుతోనే కొత్త అవకాశాలెన్నో వచ్చాయంది.ఆ సినిమా గురించి మాట్లాడకుండా మరో సినిమా గురించి మాట్లాడే స్థాయికి తాను ఇంకా చేరలేదంది. అయితే ఆ స్థాయిని దాటి పైకి వెళ్తానని తాను ఎప్పుడూ ఊహించలేదంది. సప్తసాగరాలు తర్వాతే కొత్త అవకాశాలు వచ్చాయంది. %-%ఒకవేళ ఆ సినిమా తర్వాత అవకాశాలు రాకపోయి ఉంటే మరో ఉద్యోగం చేసుకోవాల్సిందే. ఇక్కడే ఉండి అనవసరంగా సమయం వృద్దా చేసుకోవాలని ముందు నుంచి అనుకోలేదని, ఓ ప్రయత్నం చేద్దామని వచ్చినట్లు తెలిపింది.అదృష్టం కొద్ది అవకాశాలు రావడంతోనే బిజీ నటిగా మారినట్లు తెలిపింది. సాధారణంగా సక్సెస్ వచ్చిన తర్వాత కొందరు కెరీర్ వెనక్కి వెళ్లడానికి ఆలోచిస్తారు. గతాన్ని వర్తమానంతో ముడి పెట్టి మాట్లాడటానికి తడబడతారు . అవసరాలు తీర్చిన ఇండస్ట్రీనే మర్చిపోయిన వారు చాలా మంది ఉన్నారు. కానీ రుక్మిణి వసంత్ మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తోంది. అమ్మడి వ్యాఖ్యల ద్వారా తన లో డౌన్ టూ ఎర్త్ క్వాలిటీ బయట పడుతుంది.

# నాని.. న్యూ కిర్రాక్ లుక్!



నేచురల్ స్టార్ నాని - టాలెంటెడ్ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ ది ప్యారడైజ్ పై రోజు రోజుకి హైప్ పెరుగుతోంది. దసరా వంటి రా రస్టిక్ హిట్ తర్వాత మళ్ళీ ఈ కాంబినేషన్ కలవడం మాస్ ఆడియెన్స్ కు ఫుల్ ట్రీట్ అందుతుందని చెప్పవచ్చు. గ్లోబల్ స్టాండర్డ్స్‌లో సినిమా ప్లాన్ అవ్వడం వల్ల అంచనాలు రెట్టింపయ్యాయి. 2026 మార్చి 26న వరల్డ్ వైడ్‌గా రిలీజ్ అవ్వబోతున్న ఈ సినిమా నాని కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతోంది.ఇప్పటి వరకు మేకర్స్ రా స్టేట్‌మెంట్ గ్లింప్స్, మొదటి లుక్ పోస్టర్ వదిలారు. అవి సోషల్ మీడియాలో రికార్డ్ స్థాయి రెస్పాన్స్ తెచ్చాయి. ఫ్యాన్స్ మాత్రమే కాదు, ట్రేడ్ వర్గాలు కూడా సినిమాపై ప్రత్యేక దృష్టి పెట్టాయి. నాని ఈసారి కేరక్టర్ ప్రెజెంటేషన్‌లో కొత్తగా ఏం చేస్తాడా అనేది అందరి ఆసక్తిని రేకెత్తిస్తోంది.ఇక లేటెస్ట్ గా నాని షేర్ చేసిన లుక్ మాత్రం అంచనాలను మరో లెవెల్‌కు తీసుకెళ్లింది. పొడవాటి గడ్డం, స్టైలిష్ బీనీ క్యాప్, కూల్ గ్లాసెస్‌తో నాని కనిపించిన ఈ లుక్ ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. ఆయన ఇంత రగ్డ్ అండ్ మోడర్న్ లుక్‌లో కనిపించడం అభిమానులను ఆశ్చర్యపరిచింది. ఇది నాని కెరీర్‌లోనే బెస్ట్ లుక్.. ఈ లుక్‌లో ఆయన గ్యాంగ్‌స్టర్ వైబ్ స్పష్టంగా కనిపిస్తోంది.. అంటూ సోషల్ మీడియాలో కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి.నాని కోసం డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల ప్రత్యేకంగా ఒక బాడీ లాంగ్వేజ్, యాటిట్యూడ్ డిజైన్ చేశారని టాక్. ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌కి తగ్గట్టే లీన్, మసిల్డ్ బాడీతో కనిపిస్తున్న నాని, తన క్యారెక్టర్‌లో పూర్తిగా మెల్ట్ అయినట్లు కనిపిస్తున్నారు. ఈ లుక్ వెనుక ఉన్న కష్టాన్ని ఫ్యాన్స్ గమనించి ఆయన డెడికేషన్‌ని ప్రశంసిస్తున్నారు.ది ప్యారడైజ్ కథ 1980ల కాలంలోని హైదరాబాదు గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో సాగుతుంది. ఇందులో నాని సరసన కయాదు లోహార్ హీరోయిన్‌గా నటిస్తుండగా, మోహన్ బాబు, రాఘవ జుయల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. టాప్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ స్వరపరుస్తున్నందున, ఆల్బమ్‌పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. మొత్తానికి, నాని కొత్త లుక్‌తో ది ప్యారడైజ్ పై హైప్ మాక్సిమమ్ లెవెల్‌కి చేరుకుంది. ఈ సినిమా నాని కెరీర్‌లో ఒక బిగ్ హిట్ గా నిలుస్తుందనే నమ్మకం అభిమానుల్లో ఉంది. మరి రాబోయే అప్డేట్స్ ఎలాంటి అంచనాలను క్రియేట్ చేస్తాయో చూడాలి.

# మాస్ రాజా తో క్లాసిక్ డైరెక్టరా?



జయాపజయాలతో సంబంధం లేకుండా మాస్ రాజా ఫుల్ స్పీడ్ లో ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం మాస్ జాతరలో నటిస్తున్నాడు. ఈ సినిమా సెట్స్ లో ఉండగానే కిషోర్ తిరుమల దర్శకత్వంలో మరో కొత్త ప్రాజెక్ట్ పట్టాలెక్కించారు. ప్రస్తుతం ఈ రెండు సినిమా షూటింగ్ లతో రవితేజ బిజీగా ఉన్నాడు. వాటితో పని లేకుండా ఇంట్రెస్టింగ్ స్టోరీలు వస్తే వాటిని లాక్ చేసి పెడుతున్నారు. రైటర్లు..డైరెక్టర్లు ఇలా రెండు రకా లుగా వస్తోన్న స్టోరీల్లో నచ్చిన వాటిని లాక్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కళ్యాణ్ శంకర్ తో పాటు ఓ తమిళ దర్శకుడు కథకు కూడా ఒకే చెప్పినట్లు ఇప్పటికే ప్రచారంలో ఉంది.ఇద్దరు చెప్పిన స్టోరీలు నచ్చడంతో చేద్దామనే మాట కూడా ఇచ్చినట్లు వినిపిస్తోంది. తాజాగా రవితేజ కాంపౌండ్ లో క్లాసిక్ డైరెక్టర్ శివ నిర్వాణ కూడా చేరడం ఆసక్తికరంగా మారింది. ఇటీవలే రవితేజకు ..శివ ఓ థ్రిల్లర్ స్టోరీ వినిపించాడుట. నచ్చడంతో ఆయన కూడా ఒకే చెప్పినట్లు సన్నిహిత వర్గాల నుంచి తెలి సింది. ఈ ప్రాజెక్ట్ ను నిర్మించడానికి మైత్రీ మూవీ మేకర్స్ ముందుకొస్తున్నట్లు సమాచారం. దీంతో రవితేజ-శివ నిర్వాణ కాంబో ఆసక్తికరంగా మారింది. డైరెక్టర్ గా శివ కు ప్రత్యేకమైన ఇమేజ్ ఉంది.ఆయన క్లాసిక్ స్టోరీల డైరెక్టర్ . నిన్నుకోరి,మజిలి,ఖుషీ. లాంటి చిత్రాలతో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ని క్రియేట్ చేసుకున్నాడు. నానితో చేసిన ,టక్ జగదీష్, తో కొత్తగా ట్రై చేసినా వర్కౌట్ అవ్వలేదు. దీంతో మళ్లీ తనకు కలిసొచ్చిన లవ్ స్టోరీ ల వైపే వెళు _న్నట్లు ప్రచారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో మళ్లీ నాగ చైతన్య తో మరో సినిమా చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. నాగ చైతన్య తదుపరి చిత్రం కూడా శివతోనే ఉంటుందని వార్తలొచ్చాయి. ఇంతలోనే రవితేజ పేరు తెరపైకి రావడం ఆసక్తికరం.రవితేజ మాస్ ఇమేజ్ కు శివ పూర్తి కాంట్రాస్ట్. థ్రిల్లర్ జోనర్ అంటే శివకు కూడా ఇదే తొలిసారి. ఈజానర్లో ఆయన ఇంత వరకూ సినిమాలు చేయలేదు. ఇదే నిజమైతే ఓ కొత్త ప్రయత్నం చేస్తున్నట్లే. అయితే ఈ కాంబో చేతులు కలపడానికి మరింత సమయం పడుతుందా? లేదా? అన్నది రవితేజ చేతుల్లో పని. శివ కంటే ముందుగానే కల్యాణ్ కృష్ణ, తమిళ్ డైరెక్టర్లు క్యూ లో ఉన్నారు. వాళ్లను హెూల్డ్ లో పెట్టి శివతో రవితేజ ముందుకెళ్తేనే 2026 కల్లా పూర్తవుతుంది. లేదంటే? ఆ సినిమా గురించి ఇప్పట్లో ఆలోచించాల్సిన పనిలేదు.

# బాలయ్య హీరోయిన్ ఫ్యామిలీని చూడండి



సరిగ్గా పదేళ్ల క్రితం 'కంచె' సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్. అంతకు ముందే తెలుగులో ఒక సినిమా, తమిళ్‌లో ఒకటి, హిందీలో ఒకటి సినిమాలు చేసినా కూడా రాని గుర్తింపు కంచె సినిమాలో నటించి నందుకు గాను వచ్చింది. కంచె సినిమా తర్వాత ప్రగ్యా జైస్వాల్ స్టార్ హీరోయిన్‌గా మంచి గుర్తింపు దక్కించు కుంటుందని అంతా భావించారు. కానీ కంచె తో వచ్చిన సక్సెస్‌ను, గుర్తింపును ఆమె సద్వినియోగం చేసుకోవడంలో విఫలం అయింది. అంతే కాకుండా ఆ తర్వాత చేసిన సినిమాలు చిన్నా చితకా సినిమాలు కావడంతో పాటు, అవి పెద్దగా విజయాన్ని సొంతం చేసుకోక పోవడంతో ప్రగ్యా జైస్వాల్ ఆ తర్వాత పెద్దగా స్టార్‌డం పెరగలేదు అనే అభిప్రాయంను సినీ విశ్లేషకులు వ్యక్తం చేస్తూ ఉంటారు.ప్రగ్యా జైస్వాల్ గత పదేళ్లుగా సినిమాలు చేస్తూనే ఉంది. కానీ ఆమె చేస్తున్న సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాలను అందుకోవడం లేదు, అంతే కాకుండా ఆమెకు గుర్తింపు తెచ్చి పెట్టే విధంగా మంచి ఆఫర్లు సైతం ఆమె దక్కించుకోవడం లేదు. అందుకే కంచె స్థాయిలో ఇప్పటి వరకు ఆమెకు మరే సినిమా కూడా స్టార్‌డం తెచ్చి పెట్టలేదు. వచ్చిన చిన్నా చితకా ఆఫర్లను ఆమె అంగీకరించడం తప్పుడు నిర్ణయం అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఉంటే, ప్రగ్యా కు అందం ఉన్నా లక్ లేకపోవడం వల్లే ఆఫర్లు ఎక్కువ రావడం లేదు అని అంటున్నారు. బాలకృష్ణతో ఇప్పటికే రెండు సినిమాలు చేసిన ఈమె మరిన్ని సినిమాలు స్టార్ హీరోలతో చేస్తే అప్పుడు కాస్త బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయి అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు.సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచే ప్రగ్యా జైస్వాల్ ఈసారి తన ఫ్యామిలీ ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచింది. అంతకు మించి తన తండ్రి పుట్టిన రోజును జరపడం వల్ల వార్తల్లో నిలిచింది. ఆకట్టుకునే అందంతో పాటు, అభినయం ఈమె సొంతం అని ఎప్పటికప్పుడు నెటిజన్స్ అంటూ ఉంటారు. కానీ ఈమెకు మాత్రం అంత స్థాయిలో గుర్తింపు మాత్రం దక్కలేదు. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో ఈమె అందాల ఆరబోత ఫోటోలు ఎక్కువ అవుతున్నాయి. కనుక ముందు ముందు ఈమెకు మళ్లీ స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు రావచ్చు అనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా ప్రగ్యా జైస్వాల్ యంగ్ హీరోలకు జోడీగా నటించే ఆవకాశాలు అందుకోవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.తాజాగా సోషల్ మీడియా ద్వారా ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. చిన్న ఫ్యామిలీతో ప్రగ్యా తన సంతోషాన్ని ఇలా పంచుకుంది. సాధారణంగానే అమ్మాయిలకు తండ్రులు చాలా ఎమోషన్ అంటారు. ప్రగ్యా షేర్ చేసిన ఈ ఫోటోలను చూస్తూ ఉంటే తండ్రితో ఆమెకు ఉన్న అనుబంధం ఏంటో అర్థం అవుతుంది. అంతే కాకుండా ఆమె తన కుటుంబ సభ్యులను ఎక్కువగా సోషల్ మీడియా ద్వారా చూపించదు. ఈసారి చూపించడం వల్ల అందరి దృష్టిని ఆకర్షించింది. సోషల్ మీడియాలోనే కాకుండా మెయిన్ స్ట్రీమ్ మీడియాలోనూ ప్రస్తుతం ఈ ఫోటోలు, ప్రగ్యా జైస్వాల్ గురించి చర్చ జరుగుతోంది. ప్రగ్యా జైస్వాల్ మరో పదేళ్లు ఇండస్ట్రీలో కొనసాగాలని, రాబోయే పదేళ్లు ఈ అమ్మడు బిజీగా ఉండాలని అంతా కోరుకుంటున్నారు. మరి అది సాధ్యమేనా చూడాలి.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com